అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 255 | 27-10-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## రెండేళ్లుగా అన్ని
# వర్గాలకు కాంగ్రెస్ మోసం

- బిజెపితో కలిసి పనిచేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి
- రెండేళ్ల కాంగ్రెస్ మోసాలు చూసి ఓటేయ్యండి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్




హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో లోపాకారిగా కాంగ్రెస్, బిజెపి కలిసి పనిచేస్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. బలమైన ప్రాంతీయ పార్టీలన్నింటినీ కాంగ్రెస్, బిజెపి బీ టీం అంటోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. బిజెపితో కలిసి పనిచేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి గురించి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి అని కెటిఆర్ ప్రశ్నించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రగతి వర్సెస్ రెండేళ్ల కాంగ్రెస్ మోసాలు చూసి ఓటేయ్యండి అని సూచించారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం సిఎం తో పాటు మంత్రులకు లేదు అని కెటిఆర్ పేర్కొన్నారు.

## కొమరం భీం
# నుంచి ఎంతో నేర్చుకోవాలి





- 20 ఏళ్ల వయసులో కొమురం భీం ఉద్యమం చేశారు
- మన్ కీ బాత్ లో కొమురం భీంను కీర్తించిన మోదీ

ఢిల్లీ: అక్షరకలం ప్రతినిధి

బ్రిటీష్ వారి దోపిడికి అంతులేకుండా ఉండేదని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. అప్పట్లో హైదరాబాద్ ప్రజలపై దమనకాండ తీవ్రంగా ఉండేదని అన్నారు. మన్ కీ బాత్ లో కొమురం భీంను మోడీ కీర్తించారు. 20వ శతాబ్దం తొలినాళ్లలో స్వాతంత్ర్యం సుదూరస్వప్నంగా ఉండేదని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మన్ కీ బాత్ లో మాట్లాడుతూ.. ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపైనా, బ్రిటీషర్ల అకృత్యాలపైనా.. 20 ఏళ్ల వయసులో కొమురం భీం ఉద్యమించారని అన్నారు. జనం భూములు నిజాం లాక్కునేవాడు, పన్నులతో వేధించేవాడని మండిపడ్డారు. నిజాం పోలీసు అధికారిని కొమురం భీం చంపారని, అరెస్టు కాకుండా కొమురం భీం తప్పించుకుకోగలిగారని మోడీ తెలియజేశారు. ప్రజల హృదయాల్లో, ముఖ్యంగా ఆదివాసీల మనస్సుల్లో కొమురం భీం సుస్థిరస్థానం సంపాదించారని, కొమురం భీం నుంచి యువత ఎంతో నేర్చుకోవాలని నరేంద్ర మోడీ సూచించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు బీసీ
# సంఘాల మద్దతు..



నవీన్‌ను 'రౌడీ షీటర్' అన్న కేసీఆర్ వ్యాఖ్యలను ఖండించిన జాజుల
కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్
బీఆర్ఎస్, బీజేపీలను ఉప ఎన్నికలో ఓడించాలని బీసీ సమాజానికి పిలుపు
బీఆర్ఎస్ నేతలే అసలైన రౌడీలు, భూ కబ్జాదారులని ఆరోపణ
స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం నవంబర్ 1న ప్రత్యేక ప్రార్థనలు

2 లో..

2 లో..



# మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం

కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు సజీవ దహనం
ఇది నివారించదగిన మారణహోమం అని తీవ్ర వ్యాఖ్యలు
బైక్‌ను ఈడ్చుకెళ్లిన కావేరి ట్రావెల్స్ బస్సు.. చెలరేగిన మంటలు
సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు
ఘటనపై విచారణకు ఆదేశించిన ఏపీ సీఎం చంద్రబాబు
పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్



వివరాలు 2 లో..

# చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో దర్యాప్తు ముమ్మరం..

## దొంగలతో పోరాడిన డీసీపీ చైతన్య
# ధైర్యం అమోఘం



- దొంగలను పట్టుకునే క్రమంలో గాయపడిన డీసీపీ
- యశోదా ఆసుపత్రిలో డీసీపీని పరామర్శించిన డీజీపీ
- డీసీపీ ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి
- చైతన్య గన్‌మ్యాన్ ధైర్యసాహసాలను కొనియాడిన డీజీపీ
- కత్తితో దాడి చేసిన దొంగపై ఆత్మరక్షణ కోసం కాల్పులు
- గాయపడిన దొంగ ఒమర్ అన్సారీకి కూడా చికిత్స

వార్త 2లో



# బీఆర్ఎస్ ఏకపక్షంగా నన్ను బయటకు పంపింది..

ఆ ఎంపీ చిట్టా బయట పెడతా..
రైతులు దగా పడ్డారు..
కవిత ఎమోషనల్

బీఆర్ఎస్ ఏకపక్షంగా తనను బయటకు పంపిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో అన్ని బాధ్యతలకు తాను రాజీనామా చేసి.. మళ్లీ జనం ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు.

వార్త 2లో



2 లో..

# కాంగ్రెస్‌ది ఇంట్లో ఈగల మోతా.. బయట పల్లకిల మోతా



## మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది
# కిషన్‌రెడ్డినే..

- కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదు
- కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు
- డిసిసిల నియామకం సమర్థంగా కొనసాగుతుంది
- ఎమ్మెల్యేలకు కూడా డిసిసి పదవులు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

వార్త 2లో

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు బీసీ సంఘాల మద్దతు..

నవీన్‌ను 'రౌడీ షీటర్' అన్న కేసీఆర్

వ్యాఖ్యలను ఖండించిన జాజుల

కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

బీఆర్ఎస్, బీజేపీలను ఉప ఎన్నికలో ఓడించాలని

బీసీ సమాజానికి పిలుపు

బీఆర్ఎస్ నేతలే అసలైన రౌడీలు,

భూ కబ్జాదారులని ఆరోపణ

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం

నవంబర్ 1న ప్రత్యేక ప్రార్థనలు

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు బీసీ సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఉన్నత విద్యావంతుడైన బహుజన బిడ్డపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'రౌడీ షీటర్' అని ముద్ర వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ తన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకుని, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పలు బీసీ సంఘాల నేతలతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. సామాజిక కార్యకర్త అయిన నవీన్ యాదవ్‌పై ఏ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉందో కేసీఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలని సవాల్ విసిరారు. బీసీలంటే కేసీఆర్‌కు లెక్కలేదని, వారిని మోసగించడంలో బీఆర్ఎస్‌కు సాటిలేదని విమర్శించారు .కేసీఆర్ పెంచి పోషించిన బీఆర్ఎస్ పార్టీ నేతలే అసలైన రౌడీలు, దోపిడీదారులు, భూ కబ్జాదారులని జాజుల ఆరోపించారు. ఓటు అనే ఆయుధంతో ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీలను రాజకీయంగా బొంద పెట్టడానికి బీసీ సమాజమంతా సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆ రెండు పార్టీలను బీసీలంతా ఏకమై చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాకారం కావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ తెలిపారు. నవంబర్ 1వ తేదీన లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన కోరారు.

# మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం

కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు

సజీవ దహనం

ఇది నివారించదగిన మారణహోమం అని తీవ్ర వ్యాఖ్యలు

బైక్‌ను ఈడ్చుకెళ్లిన కావేరి ట్రావెల్స్ బస్సు.. చెలరేగిన మంటలు

సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఘటనపై విచారణకు ఆదేశించిన ఏపీ సీఎం చంద్రబాబు

పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

అక్షరకలం ప్రతినిధి

మద్యం సేవించి వాహనాలు నడిపే వారు ఉగ్రవాదులతో సమానమని, వారు చేసే పనులు రోడ్లపై ఉగ్రవాద చర్యలేనని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో 19 మందిని బలిగొన్న ఘోర బస్సు అగ్నిప్రమాదంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనను క్షమించరాని నేరమని, నివారించదగిన మారణహోమం అని అభివర్ణించారు.

### అసలేం జరిగింది?

కర్నూలు జిల్లా చిన్న టేకూరు గ్రామ సమీపంలో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. కావేరి ట్రావెల్స్‌కు చెందిన బస్సు, రోడ్డుపై పడి ఉన్న బైక్‌ను ఈడ్చుకెళ్లడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే బస్సు మొత్తం అగ్నికి ఆహుతవ్వడంతో అందులో ప్రయాణిస్తున్న 19 మంది సజీవ దహనమయ్యారు. తొలుత మద్యం తాగిన బైకర్ అతివేగంతో వచ్చి బస్సును ఢీకొట్టాడని వార్తలు వచ్చాయి. అయితే, సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద లభ్యమైన సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. బస్సు అతివేగంగా వచ్చి రోడ్డుపై పడి ఉన్న బైక్‌ను ఢీకొట్టినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనలో బైకర్ శివశంకర్ (21) అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు ఉన్న ఎర్రి స్వామి ప్రాణాలతో బయటపడి ప్రమాద వివరాలను పోలీసులకు తెలియజేశాడు.

### సమాజానికి మాయని మచ్చ: సజ్జనార్

ఈ దుర్ఘటనపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "మద్యం తాగి డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు మన సమాజానికి మాయని మచ్చ. ఇది క్షమించరాని నేరం. హైదరాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నాం. పట్టుబడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన హెచ్చరించారు. ఈ ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటన మరోసారి రోడ్డు భద్రత, ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే తీవ్ర పరిణామాలను కళ్లకు కట్టింది.

# దొంగలతో పోరాడిన డీసీపీ చైతన్య ధైర్యం అమోఘం

దొంగలను పట్టుకునే క్రమంలో గాయపడిన డీసీపీ

యశోదా ఆసుపత్రిలో డీసీపీని పరామర్శించిన డీజీపీ

డీసీపీ ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి

చైతన్యకుమార్, గన్‌మ్యాన్ ధైర్యసాహసాలను కొనియాడిన డీజీపీ

కత్తితో దాడి చేసిన దొంగపై ఆత్మరక్షణ కోసం కాల్పులు

గాయపడిన దొంగ ఒమర్ అన్సారీకి కూడా చికిత్స

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

చాదర్‌ఘాట్‌లో సెల్‌ఫోన్ దొంగలను పట్టుకునే ప్రయత్నంలో గాయ పడిన డీసీపీ చైతన్యకుమార్‌ను, ఆయన గన్‌మ్యాన్‌ను తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌తో కలిసి సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రికి వెళ్లిన ఆయన, చికిత్స పొందుతున్న డీసీపీ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ చైతన్యకుమార్‌తో మాట్లాడారు. ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, డీసీపీ చైతన్యకుమార్ ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగుపడుతోందని తెలిపారు. "సోమవారం ఆయన్ను డిశ్చార్జ్ చేసే అవకాశం ఉంది. డీసీపీ చైతన్యకుమార్ ఒక ఆదర్శవంతమైన అధికారి. విధి నిర్వహణలో భాగంగా ఆయన చూపిన చొరవ, ధైర్య సాహసాలు ప్రశంసనీయం. దొంగ చేతిలో కత్తి ఉందని తెలిసినా వెనకడుగు వేయకుండా అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఆయనతో పాటు గన్‌మ్యాన్ కూడా అంతే ధైర్యాన్ని ప్రదర్శించారు. పోలీస్ శాఖ తరపున వారిద్దరినీ అభినందిస్తున్నాం" అని డీజీపీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒమర్ అన్సారీ అనే వ్యక్తిని పట్టుకో వడానికి డీసీపీ చైతన్యకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో నిందితుడు కత్తితో డీసీపీపై దాడికి యత్నించాడు. ఆత్మరక్షణ కోసం డీసీపీ కాల్పులు జరపగా, నిందితుడు గాయపడ్డాడు. ఈ ఘటనలో డీసీపీతో పాటు ఆయన గన్‌మ్యాన్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన దొంగ ఒమర్ అన్సా రీకి కూడా ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగిందని, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని డీజీపీ తెలిపారు. చైతన్యకుమార్ వంటి అధికారుల వల్లే సమాజంలో భద్రతాభావం పెరుగుతుందని, వారి చర్యలు పోలీస్ బలగాలకు స్ఫూర్తినిస్తాయని శివధర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్ ఏకపక్షంగా నన్ను బయటకు పంపింది..

నిజామాబాద్,

బీఆర్ఎస్ ఏకపక్షంగా తనను బయటకు పంపిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో అన్ని బాధ్యతలకు తాను రాజీనామా చేసి.. మళ్లీ జనం ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. ఎవరి పనితీరు ఏమిటో రివ్యూ చేసుకుని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదని తెలిపారు. జనంబాటకు చాలామంది అండగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. జనంబాట చేపట్టిన తనపై ఓ ఎంపీ లేనిపోని ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు కవిత. ఇవాళ(ఆదివారం) నిజామాబాద్ జిల్లాలో రెండో రోజు కవిత జనంబాట కొనసాగుతోంది. మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు.

ఆ ఎంపీ చిట్టా బయట పెడతా..

ఎంపీ అర్వింద్ రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుందని చెప్పుకొచ్చారు. అతని చిట్టా త్వరలోనే బయట పెడతానని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను అణచి వేస్తోందని ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ కోసం జనంబాట పట్టానని ఉద్ఘాటించారు. ప్రతీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేపడతానని వివరించారు. మునిగిపోయే పడవ కాంగ్రెస్‌తో తనకేం ఏం సంబంధమని కవిత ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాలోని యంచ గ్రామంలో ముంపు ప్రాంతాలను చూశామని చెప్పుకొచ్చారు కవిత.

రైతులు దగా పడ్డారు..

అన్నదాతలకి ఎకరానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 70 వేల ఎకరాల్లో మొక్కజొన్న రైతులు దగా పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతం మంది రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రాలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి సర్కార్ మరోసారి ఆలోచించాలని సూచించారు. ధాన్యం కొనుగో లులో అన్నదాతలు ఒక్కో క్వింటాకు రూ.700 నష్టపోయారని వాపోయారు. ధాన్యం తడిసి చెడిపోయిందని తెలిపారు కవిత.

# మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డినే..

కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదు

కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు

డిసిసిల నియామకం సమర్థంగా కొనసాగుతుంది

ఎమ్మెల్యేలకు కూడా డిసిసి పదవులు

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

ఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి





హైదరాబాద్ మెట్రో ఫేస్-2 విస్తరణ విషయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డంకిగా ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మెట్రో పనులు చేపట్టేలా ఆయన ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. ఇవాళ(ఆదివారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ చేశారు. కిషన్‌రెడ్డి మెట్రో కోసం కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని నిలదీశారు. మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్ెడ్డినేనని ఆరోపించారు. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మెట్రోఫేస్-2 పూర్తి చేయాలని కోరారు మహేష్ కుమార్ గౌడ్. మెట్రో విస్తరణకి కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. సబర్మతి నిరాశ్రయులకు కూడా కేంద్ర ప్రభుత్వం ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తాము మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తున్నామని ఉద్ఘాటించారు. మూసీని ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని ఉద్ఘాటించారు. మసిపూసి మారేడుకాయ చేసి మెట్రోఫేస్-2 ప్రాజెక్టు పనులని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్. కవిత వాస్తవాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో కవిత భాగస్వామిగా ఉన్నారని గుర్తుచేశారు. డీసీసీల నియామకం సమర్థవంతంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. కొన్ని జిల్లాల్లో డీసీసీ పదవులకు 30 మందికి పైగా అభ్యర్థన పెట్టుకున్నారని తెలిపారు. నిన్న కేసీ వేణుగోపాల్‌తో జూబ్లీహిల్స్ ఎన్నికలు, డీసీసీ ఎంపికపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతి రెడ్డి కూడా డీసీసీ పదవికి దరఖాస్తు చేశారనే సమాచారం తనకు ఉందని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫ్యామిలీ 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నారని నొక్కిచెప్పారు. కొన్ని చోట్ల సమర్థవంతులు, అనుభవం ఉన్న వారికి డీసీసీ పదవి ఇవ్వొచ్చని తెలిపారు. ఎమ్మెల్యేలకు కూడా డీసీసీ పదవులు ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యేల పదవి అనేది డీసీసీకి అడ్డంకి కాదని స్పష్టం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఐఏఎస్ అధికారి రిజ్వీ ఎవరైనా ప్రజలకు జవాబు దారులుగా ఉండాలని సూచించారు. హాలోగ్రామ్ టెండర్లు పదేళ్లుగా ఒకటే కాంట్రాక్టర్లకు ఎందుకు ఇచ్చారో అధికారి రిజ్వీ సమాధానం చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

# కాంగ్రెస్‌ది ఇంట్లో ఈగల మోతా.. బయట పల్లకిల మోతా

## హరీశ్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్‌ది ఇంట్లో ఈగల మోతా.. బయట పల్లకిల మోతా అని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పంపకాల్లో తేడా వచ్చి మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకుంటున్నారని ఆరోపిం చారు. తెలంగాణ భవన్‌లో వడ్డెర సంఘం నాయకులతో ఆదివారం జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం వడ్డెర సమాజానికి సహాయం చేసిందని చెప్పారు.




సిద్దిపేటలో ట్రాక్టర్లు అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొరం కొట్టుకునే వడ్డెర సోదరులపై అక్రమ కేసులు పెట్టి డబ్బులు వసూలు చేస్తోందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు హైదరాబాద్‌లో బిల్డింగులు నిర్మించే వడ్డెరసోదరులకు చేతినిండా కూడా పని దొరికేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజల గురించి చూడడం లేదని.. వాళ్ళు తన్నుకోడానికి, వాటాలు పంచుకోవడానికి సరిపోతుందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న కొండా సురేఖ బిడ్డ, నిన్న జూపల్లి కృష్ణారావు ఎలా మాట్లాడుకున్నారో చూశా రని.. కేబినెట్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు తిట్టుకున్నారని వ్యాఖ్యానించారు. మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడితేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. హైదరాబాదులో కేసీఆర్ లక్ష డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారని గుర్తుచేశారు. ఇక రేవంత్ రెడ్డి లక్ష ఇళ్లను కూలగొట్టించాడని ఎద్దేవా చేశారు. పేదల ఇళ్లు కూల్చొద్దంటే, హైడ్రా బంద్ కావాలంటే కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.

# చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో దర్యాప్తు ముమ్మరం..

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

చాదర్‌ఘాట్ విక్టోరియా గ్రౌండ్ కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇవాళ(ఆదివారం) మరోసారి ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ఫోరెన్సిక్ టీమ్‌తో



క్లూస్ సేకరిస్తున్నారు. కాల్పుల ఘటన కేసులో %దీఅం% 304, 109, 132 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు సుల్తాన్ బజార్ పోలీసులు తెలిపారు. డీసీపీ చైతన్యకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇద్దరు నిందితుల్లో మహమ్మద్ ఒమర్ అన్సారీ చికిత్సపొందుతుండగా.. మరో దొంగ పరారీలో ఉన్నారు. అతని కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మరోవైపు నిందితుడు మహమ్మద్ ఒమర్ అన్సారీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అయితే.. చాదర్‌ఘాట్ సమీపంలో శనివారం సాయంత్రం ఇద్దరు స్నాచర్లు సెల్‌ఫోన్లు కొట్టేసేందుకు యత్నించిగా అడ్డుకున్న పోలీసులపై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో మొబైల్ స్నాచింగ్ చేసి పారిపోతున్న మహమ్మద్ ఒమర్ అన్సారీ.. ఎదురుతిరిగి గన్‌మెన్ సత్యనారాయణ మూర్తిపై కత్తితో దాడి చేశాడు. ఇది గమనించిన సౌత్‌ఈస్ట్ డీసీపీ చైతన్యకుమార్ తన దగ్గర ఉన్న గన్‌తో అన్సారీపై రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఒక తూటా భుజంపై, మరొకటి ఛాతీ భాగంలో తగలటంతో అన్సారీ కిందపడిపోయాడు. దీంతో వెంటనే అన్సారీని.. అలాగే గాయపడిన డీసీపీని, గన్‌మెన్‌ను పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు.

# రాజ్యాధికారం కోసమే రథయాత్ర

యువత రాజకీయాల్లోకి రావాలి

బహుజనుల ఓట్లు చీలకుండా ఒకే వేదిక

మీదికి తీసుకురావడమే లక్ష్యం

రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు

కపిలవాయి దిలీప్ కుమార్

అక్షరకలం నల్గొండ

బీసీల రాజ్యాధికారం కోసమే రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో రథయాత్రను చేపడుతున్నట్లు రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ తెలిపారు. రాష్ట్రీయ లోక్ దళ్ ఆధ్వర్యంలో చేపడుతున్న రథయాత్ర ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల చైతన్య యాత్రతో యువకులలో చైతన్యం నింపి రాజకీయాలలో వారు



చురుకైన పాత్ర పోషించే విధంగా అన్ని బహుజన వర్గాలను ఒకే వేదిక పైకి తీసుకోస్తామన్నారు. 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఒకే తాటి మీదకి రావాలని పిలుపునిచ్చారు. బీసీలంతా రానున్న ఎన్నికల్లో కార్యోన్ముఖులై బహుజనుల గెలుపు కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ లో సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామన్నారు. ఇంకా అగ్రవర్ణాల బానిసత్వంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ బహుజన వర్గాలు అణగారిపోతున్నారన్నారు. బీసీల చైతన్య రథయాత్ర జోగులాంబ లో ప్రారంభమైందని, ఆదివారం నల్లగొండ నుంచి, సూర్యాపేట జిల్లా మీదుగా కోదాడ, సత్తుపల్లి మీదుగా ఖమ్మం జిల్లా చేరుకోవడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బహుజన వర్గాల్లో మన ఓటు విలువ, మనకు దక్కాల్సిన హక్కులపై అవగాహన కల్పిస్తానన్నారు. మనం సామాజిక తెలంగాణ ఎందుకు సాధించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో బహుజన నాయకత్వం బలపడాలన్నారు. నేను రాజకీయాల్లో పోటీ చేయను, బహుజనులకు దక్కాల్సిన వాటా కోసం పోరాడుతా..ఏ ప్రభుత్వము ఇప్పటివరకు 100 శాతం బీసీలకు న్యాయం చేయలేదన్నారు. ఇంకా బానిసత్వంలోనే ఉన్నామన్నారు. ఇంకా జెండాలు మోసుడేనా మన పని. 1974 నుండి అనేక సందర్భాలలో బీసీ వర్గాలు పోరాటం చేస్తున్నా నేటికీ న్యాయం జరగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు అధికారంలో వాటా లేకుండా పోయిందన్నారు, అగ్రవర్ణాలే పరిపాలిస్తున్నారు. నేను అగ్రవర్ణానికి చెందిన వాడినైనా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల కోసం పనిచేస్తా, నేను ఎలక్షన్లో పోటీ చేయను.. బీసీ వర్గాలను ఏకం చేసేందుకు ఈ రథయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో ఒకే కుటుంబంలో ఐదుగురుంటే, ఈ ప్రభుత్వంలో ఊరికి ఐదుగురు తయారయ్యారన్నారు. యువత ముందుకు వచ్చి పరిపాలన బాధ్యతలు చేపట్టాలి. మీరందరూ ఆశీర్వదించాలన్నారు.

# బీసీ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను బలంగా తిప్పి కొట్టండి

బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

విద్యానగర్లోని బీసీ భవన్ లోజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి లతో కలిసి బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కోసం విద్యార్థులు చెప్పటబోయే దీక్ష పోస్టర్ని ఆవిష్కరణ చేశారు . అనంతరం ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో భవిష్యత్ ఉద్యమ నిర్మాణం పై సుదీర్ఘంగా చర్చించారు . ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఇది బీసీలకు అత్యంత కీలకమైన సమయం అని చాలా శక్తులు ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నాయని మీరు అనునిత్యం చురుకుగా ఉంటూ ఎప్పటికప్పుడు కుట్రలను చేసే వాళ్ళ వ్యూహాలను భగ్నం చేయాలని తెలిపారు . జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలలో బలం లేని వాళ్ళు సంఘ విచ్చేన ప్రయత్నం చేస్తున్నారు అన్ని వారి ఆటలు సాగనియాబోమని ఎవరు ఎన్ని కుట్రలు చేసిన వాటిని బలంగా తిట్టుకొడతు ఉద్యమాన్ని నిర్మాణత్వకంగా తీసుకెళ్తామని తెలిపారు . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా చాలా బలం గా ఉంది అన్ని ఏం జరిగినా ఉద్యమం ఆపమని బీసీల కోసం ఏ త్యాగాలకైనా సిద్ధమని చెప్పారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు , రసూల్ , జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ఘన విజయం కోసం విస్తృత ప్రచారం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



మైనారిటీల సంక్షేమం,సముద్ధరణ,భద్రత కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విశేష ప్రాధాన్యత ఇచ్చారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూశారని, క్రిస్టియన్, ముస్లిం,సిక్కు తదితర మైనారిటీ వర్గాలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు. యూసఫ్ గూడ డివిజన్ లక్ష్మీనరసింహ నగర్, కృష్ణానగర్ తదితర చోట్ల ఎంపీ రవిచంద్ర ఆదివారం ప్రార్థనల సందర్భంగా క్రిస్టియన్ ప్రముఖులతో సమావేశమై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు సంపూర్ణ మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కేసీఆర్ హయాంలో ప్రతి ఏటా క్రిస్మస్ వేడుకలను అధికారంగా నిర్వహించడం జరిగిందని,పేద వర్గాల వారికి చీరలు, దుస్తులను బహుమతిగా అందించిన విషయాన్ని గుర్తు చేశారు. క్రిస్టియన్లను ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక గురుకులాలను ప్రారంభించడమే కాక 20లక్షల చొప్పున ఓవర్సీస్ స్కాలర్ షిప్పులు అందించారని ఎంపీ రవిచంద్ర వివరించారు. అలాగే, ఎంపీ రవిచంద్ర పలు అపార్ట్ మెంట్లు,ఇళ్లకు వెళ్లి బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటేసి ఘన విజయం చేకూర్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# మొంత తుఫాను నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తడిసిన దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకురావద్దు

విద్యుత్తు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న లోతట్టు ప్రదేశాలకు వెళ్ళవద్దు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

రానున్న మూడు రోజులు తహసిల్దారులు కార్య స్థానాలలోనే ఉండాలని ఆదేశం

సెలవులను రద్దు చేస్తున్నట్టు ప్రకటన




అక్షరకలం నల్గొండ

రానున్న 2,3 రోజులు మొంత తుఫాన్ ప్రభావం నల్గొండ జిల్లాలో తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ విషయంపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిందిగా ఆమె అధికారులు ఆదేశించారు. ఆదివారం ఆమె ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న 2,3 రోజులు రాష్ట్రంలోని 6 జిల్లాలో మొంత తుఫాను కారణంగా ఒక మాదిరి వర్షాలు మొదలు కొని, భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, అందులో నల్గొండ జిల్లా కూడా ఉందని, అందువల్ల జిల్లాలోని లోతట్టు ప్రాంతాలలో కిందికి వేలాడేవిద్యుత్ వైర్లు, వంగిన విద్యుత్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్ల వల్ల ప్రమాదం ఉన్నందున వద్దకు ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తడిసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. రానున్న మూడు రోజులు తహసిల్దారులు వారు పని చేసే కార్య స్థానాలలోనే ఉండాలని, ఒకవేళ ఇదివరకె సెలవు దరఖాస్తు చేసి ఉంటే సెలవులన్నీ రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి వెంటనే మిల్లుకు పంపించాలని ఆదేశించారు. తహసిల్దార్లు వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేయడమే కాకుండా, నాణ్యత కలిగిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు లారీలను సిద్ధం చేసుకోవాలని, ఈనెల 27 మధ్యాహ్నం నుండి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని సెంటర్లలో ఉండకుండా తక్షణమే పంపించాలని, ఇందుకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. మొంత తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా ఉండేలా గ్రామ పాలనాధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏజెన్సీలు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కొన్న ధాన్యానికి సంబంధించి ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు చేయాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, మార్కెటింగ్ ఏడి ఛాయదేవి, తదితరులు టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు.

# అంతుచిక్కని ప్యారిస్ మ్యూజియం చోరీ

## రూ.895 కోట్లు విలువైన పురాతన వస్తువులు మాయం

ప్యారిస్,



ఫ్రాన్స్‌లో ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియంలో చోరీ ఘటన యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. అత్యంత భద్రత కలిగిన ఈ మ్యూజియంలోకి చొరబడిన దుండగులు కేవలం నిమిషాల వ్యవధిలో విలువైన ఆభరణాలు దొంగలించి పరారయ్యారు. చోరీ అయిన నగల విలువ దాదాపు రూ.895 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అక్టోబరు 19న పారిస్‌లోని లౌవ్రే మ్యూజియంలో చోరీ జరిగింది. మ్యూజియంలో ఓ వైపు నిర్మాణం జరుగుతుండగా.. అక్కడి నుంచి దుండగులు లోపలికి చొరబడ్డారు. అనంతరం సరుకు రవాణా ఎలివేటర్‌లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారు. నెపోలియన్ కాలంనాటి వస్తువులు, ఆభరణాలు ఉన్న గ్యాలరీ అద్దాలను పగలగొట్టి అందులోని తొమ్మిది వస్తువులను దొంగలించారు. వీరు వెళ్తుండగా.. అందులోని ఓ ఆభరణం మ్యూజియం బయట పడిపోయింది. మిగతా ఆభరణాల విలువ 88 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో దాదాపు రూ.895 కోట్లు) ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ చోరీకి పాల్పడిన దుండగులను పట్టుకునేందుకు దాదాపు 100 మందితో కూడిన దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ దొంగతనం చేసింది ఎవరనేది ఇంతవరకూ తేలలేదు. అయితే కరుడు గట్టిన దొంగల ముఠా పింక్ పాంథర్స్ పని అయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చోరీకి పాల్పడింది పింక్ పాంథర్స్ గ్యాంగ్ అని చెప్పేందుకు ఎలాంటి ఆధారాల్లేనప్పటికీ చోరీ జరిగిన తీరు ఆ ముఠాను గుర్తుకుతెస్తోంది. వీరు గప్‌చుప్‌గా వస్తారు. ఎలాంటి తొట్రుపాటు లేకుండా పని ముగించుకొని వెళ్లిపోతారు. మ్యూజియంలో చోరీకి పాల్పడిన వారు దొంగతనాల్లో ప్రొఫెషనల్స్‌గా కన్పించారు. ఇంతవరకూ వారి ఆచూకీ దొరకలేదు. పక్కా సమాచారం, ప్రణాళికతో దొంగతనానికి పాల్పడటం చూస్తుంటే పింక్ పాంథర్స్ పనే అనిపిస్తోంది అని ఫ్రాన్స్ స్క్వాడ్ బ్రూ'ది స్వీనీ' మాజీ చీఫ్ బ్యారీ ఫిలిప్స్ అభిప్రాయపడ్డారు. ఈ దొంగల ముఠా గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారీ చోరీలకు పాల్పడింది. అందరూ చూస్తుండగానే దొంగతనాలు చేయడం వీరి నైజం. కేవలం ఆభరణాలు, వజ్రాలనే దోచుకుంటారు. ఇప్పటివరకు 35 దేశాల్లో దాదాపు 500 మిలియన్ డాలర్ల ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగిలించినట్లు ఆధారాలున్నాయి. వీరి ముఠాలో ఎక్కువ మంది తూర్పు ఐరోపా దేశస్థులే ఉంటారు. కొన్ని రంగాల్లో నైపుణ్యం కలిగిన వ్యక్తులను రిక్రూట్ చేసుకుని చోరీలకు పాల్పడుతుంటారు. 1990ల్లో జరిగిన బోస్నియా యుద్ధంలో పాల్గొన్న సెర్బియన్ స్పెషల్ ఫోర్సెస్ సభ్యులు కూడా ఈ ముఠాలో ఉన్నట్లు గతంలో ఇంటర్‌పోల్ గుర్తించింది. మాజీ సైనికులు కావడంతో మిలిటరీ తరహా క్రమశిక్షణతో ఎ÷-లానింగ్ చేయడం ఈ గ్యాంగ్ అలవాటు. టార్గెట్ చేసే ప్రాంతంపై ముందుగానే నిఘా ఉంచుతారు. ఆ తర్వాత పథక రచన చేస్తారు. ఒకసారి చోరీ పూర్తయిన తర్వాత వెంటనే నకిలీ పాస్‌పోర్టులతో దేశం దాటేస్తారు. వీరికి అంతర్జాతీయంగా నెట్‌వర్క్ ఉంది. దొంగతనం చేసిన ఆభరణాలు, వజ్రాలను కరిగించడం లేదా వాటి ఆకృతి మార్చి మార్కెట్లో విక్రయిస్తుంటారని గత దర్యాప్తుల్లో తేలింది. ఓసారి ఈ పింక్ పాంథర్స్ గ్యాంగ్ దుబాయ్‌లోని ఓ మాల్‌లో చోరీకి పాల్పడింది. ఆ మాల్‌లోని నగల దుకాణంలోకి కార్లతో దూసుకెళ్లి చేతికందినన్ని వజ్రాలు, ఆభరణాలు తీసుకుని కేవలం 45 సెకన్లలో అక్కడి నుంచి పరారయ్యారు. జపాన్, బ్రిటన్ చరిత్రల్లోనే అతిపెద్ద నగల చోరీకి పాల్పడింది ఈ గ్యాంగే. ప్రముఖ హాలీవుడ్ చిత్రం పింక్ పాంథర్‌లో చూపించిన ఓ ట్రిక్‌లాంటిదే చేసి 2003లో లండన్‌లోని ఓ నగల దుకాణంలో వజ్రాలను చోరీ చేశారు. అప్పటి నుంచి ఈ గ్యాంగ్‌కు పింక్ పాంథర్ అని పేరొచ్చింది.

# మద్యం షాపుల డ్రాకు ఏర్పాట్లు పూర్తి

జిల్లాల వారీగా మద్యం షాపుల డ్రా

రేపు కలెక్టర్ల చేతుల మీదుగా ఉదయం 11 గంటలకు జరుగనున్న మద్యం షాపుల డ్రా ప్రక్రియ

మద్యం షాపుల్లో డ్రా కోసం ఎక్సైజ్ శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

హైకోర్టు నుంచి మద్యం షాపులకు అనుమతి రావడంతో తెలంగాణ ఎలాంటి అసౌకర్యాలకు కలగకుండా డ్రా ఏర్పాట్లను చేయాలని అధికారులకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ అదేశాలిచ్చారు.



అక్షర కలం నల్లగొండ

తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా (లాటరీ) పద్ధతిలో మద్యం షాపుల లైసెన్స్‌ల ఎంపిక జరుగుతుంది. జిల్లాల వారిగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు మద్యం షాపులకు దరఖాస్తులు దాఖలు చేసిన వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా డ్రా ప్రక్రియకొనసాగుతుంది. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు , కోమురమ్ భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, హైదరాబాదులో 82 షాపులకు 3201, సికింద్రాబాద్లో 97 షాపులకు 3022, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేట్ లో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహోబూబ బాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బ్రిక్స్ దూకుడు.. డాలర్ పతనం

షేర్ మార్కెట్ సూచీలు పతన దిశగా పోతున్నప్పుడు విదేశీ మదుపు దారులు, మార్కెట్ నుంచి తమ పెట్టుబడులను ఉపసంహరి ంచుకుంటారు. అంటే తాము గతంలో కొనుగోలు చేసిన షేర్లను అమ్మేసుకుంటారు. అలా అమ్మినప్పుడు వారికి వచ్చే మొత్తం రూపాయ లలో ఉంటుంది. కానీ, ఆ పెట్టుబడిదారులు భారతదేశ రూపాయలను తమ దేశానికి తీసుకువెళ్లరు. అంటే వారు మన రూపాయలను, తిరిగి తమ దేశీయ కరెన్సీ రూపంలోకి మార్చుకుంటారు. ఈ దశలో వారు భారత రూపాయిని అమ్మేసి తమ దేశీయ కరెన్సీ రూపంలోకి మార్చుకుంటారు. ఇక్కడ రూపాయి అమ్మేయబడుతోంది. అంటే, రూపాయికి డిమాండ్ తగ్గిపోయింది. అదీ కథ. వివిధ దేశాల కరెన్సీల విలువలు ఒకదానితో ఒకటి ఏ విధంగా మారకం విలువను నిర్ణయించుకుంటాయో, వాటి వాటి 'డిమాండ్' నిర్ణయించే కథ. ఇక ప్రస్తుత స్థితి అయిన డాలర్ ప్రభావం తగ్గడమనేది ప్రధానంగా 1980ల తర్వాత మొదలైంది. 1980ల అనంతరం అమెరికా ఆర్థిక పరిస్థితులు దిగజారుతూ రావడం దీని వెనుక ఉన్న కారణం. అమెరికా ఆర్థికస్థితిని, తలకిందులుచేసిన ముఖ్యమైన పరిణామాలుగా: 1. ఔట్ సోర్సింగ్, 2. ఆటోమేషన్ ఉన్నాయి. 1980ల అనంతరం అమెరికాలోని సరుకు ఉత్పత్తి పరిశ్రమలు చౌకైన శ్రమశక్తి వేటలో చైనా వంటి ఇతర దేశాలకు తరలివెళ్లడం మొదలయ్యింది. దీని ఫలితంగా అమెరికాలో ప్రజలకు సరుకు ఉత్పత్తి రంగంలో, ఉపాధి అవకాశాలు క్షీణించిపోయాయి. ఇక అలాగే 1990ల అనంతరం, అంటే ఇంటర్నెట్ ఆవిష్కరణ అనంతరం అమెరికాలోని సేవారంగంలోని పరిశ్రమలు కూడా భారతదేశం వంటి ఇతర దేశాలకు తరలివెళ్లడం మొదలయ్యింది. ఈ క్రమంలోనే, అమెరికా సేవారంగంలో కూడా ఆ దేశ ప్రజలకు ఉపాధి అవకాశాలు క్షీణించసాగాయి. ఇక దీనంతటితో పాటుగా, 1980ల అనంతరం మరింత వేగం పుంజుకున్న యాంత్రీకరణ (ఆటోమేషన్) అంటే రోబోట్ల వంటివాటి ఆవిష్కరణ అమెరికాలోనూ, ఇతర ధనిక దేశాల్లోనూ ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. ఉదాహరణకు 1960 %-% 2017 మధ్యకాలంలో అమెరికాలోని సరుకు ఉత్పత్తిరంగంలో ఉపాధి ఆ దేశంలోని మొత్తం ఉపాధిలో భాగంగా 28 శాతం (1960) నుంచి 8 శాతానికి (2017 మార్చి) పడిపోయింది. అలాగే, సేవారంగంలో కూడా జరగడాన్ని మనం గమనించవచ్చు. దీని ఫలితంగానే నేడు అమెరికాలో నెలకొన్న ఉపాధిరాహిత్యం, ఆర్థిక సమస్యల క్రమంలో సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తోన్న భారతీయుల వంటి వారికి వ్యతిరేకంగా ట్రంప్ నేతృత్వంలో ఆ దేశంలో హెచ్1బీ వీసాలు, గ్రీన్ కార్డులు%ౌ% పౌరసత్వం తదితర అంశాలపై కొత్తగా ఆ దేశంలో స్థిరపడుతోన్నవారికి వ్యతిరేకంగా దాడులు జరుగుతున్నాయి. ఇటువంటి ఉపాధి, డిమాండ్ రాహిత్య స్థితి, ప్రజల కొనుగోలు శక్తి పతనం నుంచి బయటపడేందుకు 1980ల అనంతరం అమెరికాలో 'క్రెడిట్ బూమ్' వచ్చింది. అంటే, అప్పుచేసి పప్పుకూడు అన్నమాట. క్రెడిట్ కార్డుల మంజూరు, వినియోగం వంటివి పెరిగిపోయాయి. ఈ క్రమంలోనే, అమెరికా ప్రజలు నేడు భారీగా అప్పులపాలై ఉన్నారు. పైగా ఉక్రెయిన్-రష్యా యుద్ధక్రమంలో రష్యా మీద అమెరికా అనేక ఆంక్షలు పెట్టింది. వీటిలో భాగంగానే, రష్యా దేశం తన విదేశీ లావాదేవీల కోసం డాలర్‌ను వినియోగించుకొనే అవకాశం లేకుండా చేసేందుకుగానూ డాలర్ లావాదేవీల కోసం ఏర్పరిచిన 'స్విఫ్ట్' వ్యవస్థ నుంచి రష్యాను అమెరికా బహిష్కరించింది. ఈ బహిష్కరణ ప్రపంచంలోని అనేక దేశాల ఆలోచనలో పెద్దమార్పును తెచ్చింది. ఈ క్రెడిట్ బూమ్ కొనసాగింపుగా 1990లలో 'డాట్‌కామ్ బబుల్' వచ్చిచేరింది. అంటే, 1990లలో మొదలైన సాఫ్ట్‌వేర్, ఇంటర్‌నెట్ విప్లవంతో అమెరికా షేర్ మార్కెట్‌లో టెక్నాలజీ షేర్ల సూచీలు (నాస్క్) విపరీతంగా పెరిగిపోయాయి. అమెరికా ప్రజలలోని అత్యధిక శాతం షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెడతారు. కాబట్టి ఈ టెక్నాలజీ షేర్ల విలువల పెరుగుదల ఆదాయపరంగా వారికి బాగా అనుకూలించింది. అంటే వారు పెట్టిన పెట్టుబడుల విలువ పెరగడంతో అమెరికా ప్రజలకు అదనపు ఆదాయాలు లభించాయి. ఈ రకంగా 1990ల నుంచీ %-% 2001 వరకూ, షేర్ మార్కెట్ల నుంచి లభించే స్పెక్యులేటివ్ ఆదాయం అమెరికా ప్రజల కొనుగోలు శక్తిని కాపాడింది. అయితే, 2001లో డాట్‌కామ్ బబుల్ బద్దలు కావడంతో షేర్ మార్కెట్ సూచీలు పతనమై ప్రజలకు అదనపు ఆదాయవనరుగా ఉన్న షేర్ మార్కెట్ పెట్టుబడులకు గండిపడింది. అంటే కథ మళ్లీ మొదటికి రాసాగింది. సరైన ఉపాధిలేని స్థితి నుంచి ప్రజలను కాపాడుతూ వచ్చిన క్రెడిట్ బూమ్ ప్రభావం సన్నగిల్లుతూ రావడంతో పాటుగా డాట్‌కామ్ బబుల్ బద్దలు కావడంతో అమెరికాలో మరలా మార్కెట్ల పతనం, ఆర్థిక సంక్షోభ వాతావరణం నెలకొనసాగాయి. ఈ క్రమంలోనే, 2003 ప్రాంతంలో అమెరికాలో మరో సరికొత్త బూమ్‌కు తెరలేచింది. అమెరికా ఫెడరల్ బ్యాంక్ గృహ రుణాలపై వడ్డీరేట్లు భారీగా తగ్గించడంతో రియల్ ఎస్టేట్ బూమ్ మొదలయ్యింది. ఈ క్రమంలో, రియల్ ఎస్టేట్ లావాదేవీలు విపరీతంగా పెరిగిపోయి అది ప్రజలకు ఒక ఆదాయవనరుగా మారింది. ఆ రకంగా, ఉపాధిరాహిత్య స్థితి ప్రభావం నుంచి రియల్ ఎస్టేట్ బూమ్ ద్వారా అమెరికా అప్పటికి బయటపడింది. అయితే, ఈ స్థితి కూడా తాత్కాలికమేనని 2008, సెప్టెంబర్‌లో ఈ బుడగ బద్దలు కావడంతో రుజువయ్యింది. ఈ 2003-2008 రియల్ ఎస్టేట్ బూమ్ కాలంలో, ఒకానొక దశను చేరుకునేసరికి రియల్ ఎస్టేట్ రుణాలపై భారీగా లాభాలు సంపాదిస్తోన్న అమెరికా బ్యాంకులు దురాశకు పోయాయి. దానిలో భాగంగానే అవి అడ్డగోలుగా రుణ మంజూరులు చేశాయి. అంటే, లాభాల వేటలో అవి అర్హతలేని, రుణాలను తిరిగి చెల్లించేందుకు తగిన సామర్థ్యం లేనివారికి కూడా రుణాలు మంజూరు చేశాయి. ఈ రుణాలనే 'సబ్‌ప్రైమ్' రుణాలు లేదా నింజా (%చీ×చీజీూ%) రుణాలు అంటారు. నింజా రుణాలు అంటే నో ఇన్‌కమ్ (ఆదాయంలేని), నో జాబ్ (సరైన ఉపాధి లేని), నో ఎసెట్స్ (రుణాల కోసం గ్యారెంటీగా చూపగల ఆస్తులు లేని) వారికి ఇచ్చిన రుణాలు. ఫలితంగా, 2007లో అమెరికా బ్యాంకుల వడ్డీరేట్లు మళ్లీ పెరిగిపోవడం మొదలుకావడంతో ముందుగా ఈ సబ్‌ప్రైమ్ లేదా నింజా రుణాలు, మొండిబకాయిలుగా మారడం మొదలయ్యింది. అనతికాలంలోనే ఇది 2008 చివరి నాటికి ఫైనాన్స్ సంక్షోభంగా అమెరికాను చుట్టుముట్టింది. ఫలితంగా, రాత్రికిరాత్రే అమెరికా జనాభాలోని 50 శాతం మంది వరకూ ఆ దేశ దారిద్ర్యరేఖ దిగువకు పడిపోయారు. ఇక తర్వాతి కాలంలో సృష్టించేందుకు మరే బుడగా మిగలలేదు. ఈ కారణంతోనే నాడు 2009, జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే బరాక్ ఒబామా అమెరికా ఆర్థికవ్యవస్థ కోలుకునేందుకు సుమారుగా 900 బిలియన్ డాలర్ల ఉద్దీపన పథకాన్ని ప్రకటించారు. అంటే, దివాలా తీసిన అమెరికా బ్యాంకులు, వివిధ కంపెనీలను తిరిగి నిలబెట్టేందుకు అమెరికా ప్రభుత్వమే డాలర్లను ముద్రించి, సాయం అందించింది. అలాగే, అమెరికా ప్రజల కొనుగోలుశక్తిని తిరిగి నిలబెట్టేందుకు కూడా వివిధ రూపాలలో ప్రయత్నించింది. 2009 నాటి నుంచి కూడా సుదీర్ఘకాలం పాటు ఈ ఉద్దీపన పథకాలు, అంటే డాలర్లను ముద్రించడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తిని కాపాడే యత్నం కొనసాగుతూనే వచ్చింది. 2020 కొవిడ్ మహమ్మారి కాలంలో ఈ డాలర్ల ముద్రణ పరాకాష్ఠకు చేరింది. నాడు కొవిడ్ లాక్‌డౌన్ల వలన ప్రజలకు పని చేసుకునే అవకాశం, ఆదాయం లేని స్థితి ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ స్థితిలో అమెరికా ప్రభుత్వం ఇతర అనేక దేశాల ప్రభుత్వాల లాగానే తన దేశంలోని ప్రజలకు వారివారి బ్యాంక్ ఎకౌంట్లలో డబ్బును డిపాజిట్ చేయసాగింది. దీనికోసం ఆయా ఇతర దేశాలలో లాగానే కూడా విపరీతంగా డాలర్లను ముద్రించింది. డాలర్ అనేది కాగితం కరెన్సీ అనీ, దాని ముద్రణ లేదా సరఫరా పెరిగిపోయిన కొద్దీ దాని విలువ పడిపోతుందనేది వేరే చెప్పనవసరం లేదు. ఈ సహజతర్కంలో భాగంగానే 2022 నుంచీ ద్రవ్యోల్బణం రూపంలో అనేక ఇతర దేశాల కరెన్సీలతో పాటుగా, అమెరికా డాలర్ విలువ పతనం కూడా వ్యక్తం కాసాగింది. ఇక మరెంత మాత్రమూ అదనంగా డాలర్ల ముద్రణ సాధ్యంకాని స్థితి ఏర్పడింది. అంటే, అమెరికా ప్రజల కొనుగోలు శక్తిని నిలబెట్టుకునేందుకు సరికొత్తగా మరే బుడగలు తేలేని స్థితికి తోడుగా డాలర్ల ముద్రణ ద్వారా ఉద్దీపన పథకాలను ఇచ్చుకునే అవకాశం ఇక లేకుండాపోయింది. దీనికి అదనంగా అమెరికా ప్రభుత్వం అప్పులు 37 లక్షల కోట్ల డాలర్ల పైకి పెరిగిపోవడంతో సరికొత్తగా అప్పులు పుట్టడం కూడా అమెరికాకు కష్టమవుతోంది.

## కెటిఆర్ పెడబొబ్బలు పెట్టి ఏం లాభం

హైదరాబాద్,

సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆది శ్రీనివాస్ 'కేటీఆర్.. నువ్వెన్ని పెడబొబ్బలు పెట్టినా ఏం ఉపయోగం లేదు. మా ముఖ్యమంత్రి పైన పిచ్చి పిచ్చిగా వాగినంత మాత్రాన నువ్వు పెద్ద మొగోడివి కావు' అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నంత కాలం కేటీఆర్, కేసీఆర్ ఇద్దరు కలిసి తెలంగాణను దోచుకున్నారని ఆరోపించారు. 'మీ బతుకు, నీ అయ్య బతుకు ఏమిటో తెలంగాణ ప్రజలు తేల్చేశారు. అధికారంలో ఉన్న రోజుల్లో సువర్ణపురం దొంగల్లా పాలన చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రగతిభవన్ గడీ కట్టుకున్నారు. మీ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు కరివేపాకులా వాడి పారేశారు. మా ముఖ్యమంత్రి అందరినీ గౌరవంగా చూస్తారు. మీలా గేటు దగ్గర అవమానించి పంపించడం లేదు. వేదికలపై మంత్రులను ఈసడించుకోలేదు, ఈకముక్కలా తీసిపారేయలేదు. దళిత డిప్యూటీ సీఎంను కారణం చెప్పకుండా బర్తరఫ్ చేసిన చరిత్ర కూడా కేసీఆర్‌దే' అని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. 'అవినీతి సొమ్ములో వాటా అడిగిన సొంత బిడ్డను పార్టీ నుంచి గెంటివేసింది మీ చరిత్ర. పదేళ్ల అధికారంలో నిజాయితీగల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను పక్కన పెట్టి రిటైర్డ్ అధికారులతో రాజ్యం నడిపారు. తెలంగాణ పోలీసులు ఏం పీకుతున్నారంటూ వాగుతున్నారు. వెయిట్ చేయి.. అన్ని చూస్తున్నాం. సొంత ఇళ్లు చక్కబెట్టుకోలేని నువ్వు మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతావా?. నీ చెల్లెలు అడిగిన ఒక్క ప్రశ్నకైనా ఇప్పటివరకు సమాధానం చెప్పావా?. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కేటీఆర్ చేస్తున్న రాజకీయ ప్రదర్శనలను ఆపు. నువ్వెంత ఎగిరిపెడ్డా ఉపయోగం లేదు.. నీ మూతి పళ్లే రాలుతాయి చూసుకో' అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టిడిపిలో లోపించిన అంతర్గత కమ్రశిక్షణ

విజయవాడ,

: తెలుగుదేశం పార్టీ నేతల మధ్య అంతర్గత క్రమశిక్షణ, టీడీపీ లో కట్టుబాట్లు ఎక్కువ అని నేతలు చెబుతూ ఉంటారు.. కానీ, వాస్తవ పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది.. గతంలో టీడీపీ నేతలు కొంత క్రమశిక్షణ తోనే ఉన్న పరిస్థితి.. కానీ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత టీడీపీ నేతలు బాగా రోడ్డెక్కిన పరిస్థితి కనిపిస్తోంది× ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేస్కోవడం.. పాలనా పరంగా.. రాజకీయంగా విమర్శలు చేసుకుంటున్న పరిస్థితి వచ్చింది. తాజాగా తిరువూరు ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఎంపీ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందన్నారు కొలికలపూడి.. పదవులు అమ్ముకుంటున్నారు అన్నారు.. దీనిపై ఎంపీ కూడా ఘాటుగా స్పందించారు.. తను నిఖార్సయిన టీడీపీ కార్యకర్తను అంటున్నారు కేశినేని చిన్ని.. తనపై చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు..ఒక గిరిజన మహిళ వివాదంతో మొదలైన ఘటన వీరి మధ్య వివాదానికి కారణం అయింది. టీడీపీలో ఉన్న అంతర్గత విభేదాల కారణంగా రచ్చ స్టార్ట్ అయింది.. ఇంకా కొన్ని జిల్లాలో ఎంపీ.. ఎమ్మెల్యే ల మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి.. ఎంపీ బైరెడ్డి శబరి.. ఎమ్మెల్యే రాజ్ శేఖర్ రెడ్డి అంశం. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి డైరెక్ట్ గా కౌన్సిల్ సమావేశంలో టీడీపీ నేతలపై విమర్శలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్నా కూడా నేతలు ఇదే తరహా వైఖరి కొనసాగించడం.. తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. పార్టీ లైన్ దాటి పోవద్దు అని చెప్తున్నా కూడా ఇదే లైన్ లో నేతలు ఉన్నారు.. దీంతో టీడీపీ అధిష్టానం.. తిరువూరుతో పాటు మరికొన్ని నియోజకవర్గాల నేతలను రేపు పార్టీ కార్యాలయానికి రమ్మని పిలిచినట్టుగా తెలుస్తోంది.. దీంతో అధిష్టానం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది అనేది హాట్ టాపిక్ అయింది.. అయితే, నాకు అధిష్టానం నుంచి ఎటువంటి పిలుపు లేదు.. నన్ను ఎవరు రేపు పార్టీ ఆఫీసుకి రమ్మని చెప్పలేదు అన్నారు ఎంపీ కేశినేని చిన్ని నాపై ఎవరు ఆగ్రహం వ్యక్తం చేయలేదన్న ఆయన.. ఎమ్మెల్యే కొలికపూడిని రేపు అధిష్టానం రమ్మని చెప్పారేమో నాకు సమాచారం లేదన్నారు కేశినేని చిన్ని.. మరి ఎవరెవరిని టీడీపీ అధిష్టానం పిలిచింది.. ఎవరిపై చర్యలు తీసుకోనున్నారు అనేది రేపు తెలిసే అవకాశం ఉంది.

## స్థానిక సంస్థలను బలోపేతం

అమరావతి,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని స్పష్టం చేశారు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్.. నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారులు.. డీడీవో కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ఇక, 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు పవన్ కల్యాణ్ నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందనీ× ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు. నిధుల వినియోగం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

## గోసంరక్షకుడు సోనూ సింగ్‌పై కాల్పులు బాధాకరం

హైదరాబాద్,

గోసంరక్షణ చేస్తున్న సోనూ సింగ్ అలియాస్ ప్రశాంత్ సింగ్‌పై కాల్పులు జరగడం బాధాకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. పోచారం కాల్పుల ఘటనలో గాయపడిన ఆయన్ను బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఓట్లు, డబ్బుల కోసమో ప్రశాంత్ సింగ్ ఇలా చేశారని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. చేసిన వ్యాఖ్యలను పోలీసులు, సీఎం వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలోనూ గోవులు, గో రక్షకులకు రక్షణ లేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీరు కూడా గోరక్షకుల పట్ల సరిగా లేదని చెప్పారు. ఈ ప్రభుత్వంలో మంత్రులే కొట్లాడుకుంటున్న పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. సర్కార్ నిలబడుతుందా.. కుప్పకూలుతుందా తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు.

## తెలంగాణ పదో తరగతి ఫీజుల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,

తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలను డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. అక్టోబరు 30వ తేదీ నుంచి నవంబర్ 13 లోపు పాఠశాల హెడ్‌మాస్టర్లకు విద్యార్థులు ఫీజు చెల్లించాలని తెలిపింది. హెచ్ఎంలు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 29 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 నుంచి 11వ తేదీవరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 నుంచి 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.

## మాజీ రాష్ట్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి

తిరువనంతపురం,

: మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్‌కు చెందిన విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. కేరళ రాజ్‌భవన్‌లో నారాయణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దళిత కమ్యూనిటీకి చెందిన నారాయణన్.. 1997 నుంచి 2002 వరకు రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించారు. ఆయన సేవలు స్మరించేందుకు ఛాతి భాగం వరకు ఉన్న నారాయణన్ ప్రతిమను ఏర్పాటు చేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్, సీఎం విజయన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ తర్వాత ముర్ము మాట్లాడారు. కేఆర్ నారాయణన్ జీవితం ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

## కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య

అమరావతి,

కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికపై నిన్న నారాయణరావు అనే వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. నిందితుడు తాను బాలికకు తాతయ్యనని చెప్పి పాఠశాల నుంచి తీసుకెళ్లాడు. తోటలోకి తీసుకెళ్లగా, స్థానికుడు నిలదీయడంతో ఈ విషయం బయటపడింది. బాధితురాలి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు రాత్రి తీసుకువెళుతుండగా టాయిలెట్ వస్తుందని చెప్పిన నారాయణరావు.. చెరువులో దూకాడు. రాత్రంతా వెతికీనా డెడ్ బాడీ దొరకలేదు. ఉదయం ఫైర్ , పోలీస్ సిబ్బంది గజ ఇతగాళ్లతో వెతకగా బాడీ దొరికింది. నారాయణరావు చేసిన తప్పుకి పశ్చాత్తాపంతో సిగ్గుపడి ఆత్మహత్య ప్రయత్నం చేసి ఉండొచ్చు లేదా అనుకోకుండా చెరువులో పడిపోయి ఉండొచ్చు అని భావిస్తున్నాం అన్నారు పోలీసులు. స్కూల్ ఎదుట ఆందోళనకు దిగిన బాలిక బంధువులు తాతయ్యనని చెబితే ఎలా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌ను కూడా విచారించారు.

## షిర్డీ వెళ్లాలనుకునే

## వారికి బంపర్ ఆఫర్

హైదరాబాద్,

హైదరాబాద్ నుంచి షిర్డీ క్షేత్రానికి రోజూ వేలాది మంది సాయిబాబా భక్తులు వెళ్తుంటారు. సాయిబాబా దర్శనం కోసం వెళ్ళే భక్తులు బస్సులు, రైళ్లు, టూరిజం బస్సులు వంటి వాటిని ఎంచుకుంటారు. అయితే చాలా మందికి షిర్డీ వెళ్లాలని ఉన్నా.. ధర తమకు అందుబాటులో లేదు అంటూ భావిస్తారు.. అటువంటి వారి కోసం తాజాగా బంపర్ ఆఫర్ ప్రకటించింది. తక్కువ ధరకే సాయి సన్నిధి ఎక్స్ హైదరబాద్ అనే పేరుతో ప్రత్యేక షిర్డీ టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెలలో ప్రారంభం కానున్న ఈ టూర్ 2 రాత్రులు, 3 రోజులపాటు సాగనుంది. ప్రతి బుధవారం అందుబాటులో ఉండనున్నది. ఈ టూర్ ప్యాకేజీకి లో టికెట్స్ బుక్ చేసుకోవాలనుకునేవారు సూచించిన వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది. ఈ నెల అక్టోబర్ 29 తేదిన కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి (రైలు నెంబర్ 17064) సాయంత్రం 6,40 గంటలకు జర్నీ స్టార్ అవుతుంది. సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్ వంటి స్టేషన్ల మీదుగా ఈ ప్రయాణం సాగుతుంది. బుధవారం రాత్రి అంతా ప్రయాణం చేసి మహారాష్ట్రలోని నాగర్ సోల్ రైల్వే స్టేషన్ కు చేరుకుంటారు. ఇక్కడ అనుంచి షిర్డీకి ప్రత్యేక వాహనం ద్వారా చేరుకుంటారు. రెండో రేజు ఉదయం శిర్డీలోని హెూటల్‌లో చెక్-ఇన్ అవ్వాలి. అల్పాహారం తిని షిర్డీ సాయిబాబా దర్శనం కోసం ఆలయానికి చేరుకోవాలి. సాయంత్రం 5 గంటలకు హెూటల్ చెక్ అవుట్ అయ్యి.. రాత్రి 7.30 గంటల నాగర్ సోల్ రైల్వే స్టేషన్ కు చేరుకోవాలి. రెండో రోజు రాత్రంతా ప్రయాణం చేసి మూడో రోజు ఉదయం 9:45కి కాచిగూడకు చేరుకోవాలి.

## శ్రీకాకుళం జిల్లాల్లో డీఐజీ ఆకస్మిక తనిఖీలు

అమరావతి,

వార్షిక తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. పీఎస్ లలో కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ చేసామని చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సస్ ఎక్కువగా ఉన్నాయని.. వాటిలో పురోగతి ఆశించిన మేర లేదని చెప్పారు. పోక్సో చట్టాలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిగతా శాఖలతో కలిసి మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైబర్ క్రైం పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్న ఆయన.. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెడతామని చెప్పారు. ఫేక్ ఐడీలతో ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. గంజాయి రవాణాపై గట్టి నిఘా పెట్టామని.. వినియోగం పైనా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అధిక వడ్డీలకు ఆశపడి ఫేక్ వాట్సాప్ మెసేజ్ లు, మెయిల్స్ నమ్మవద్దన్నారు. ఉత్తరాంధ్రలో మావోయిస్టు ప్రాబల్యం లేదని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వారు మావోయిస్టు ఉద్యమంలో ఉంటే బేషరతుగా లొంగిపోవాలని ఇప్పటికే పిలుపునిచ్చామని వివరించారు.

## భారీ వర్షాలపై సీఎం టెలికాన్ఫరెన్స్

అమరావతి

రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

### బాలికపై అత్యాచారం కేసులో నిందితుల అరెస్టు

అమరావతి,

సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు పాము అజయ్‌తోపాటు అతని స్నేహితుడు కె. సత్యస్వరూప్‌ను అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. గురువారం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ.. నిందితుడు అజేయ్ ఐటీఐ చదివాడని తెలిపారు. అతడు ఉత్సవాలు, ఊరేగింపుల్లో గారడీ డాన్సులు చేస్తుంటాడని వివరించారు. నిందితుడు అజయ్‌పై ఇప్పటికే ఆలమూరు పోలీసుస్టేషన్‌లో పలు కేసులు నమోదై ఉన్నాయన్నారు. నిందితుడికి సహకరించిన సత్య స్వరూప్ రావులపాలెంలో సెలూన్ నడుపుతున్నాడని చెప్పారు. అక్టోబర్ 20వ తేది సాయంత్రం 5 గంటలకు దీపావళి వేడుకల కోసం క్రాకర్స్ కొనుక్కోవటానికి బాలిక హాస్టల్ నుంచి బయటకు వచ్చిందన్నారు. ఆ బాలికను బైక్‌పై నిందితులు రైల్వే స్టేషన్ సమీపంలోని లాడ్జిలోకి తీసుకు వెళ్లారని పేర్కొన్నారు. అనంతరం ఆ బాలికపై అజయ్ అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. ఆ తర్వాత ఆమెను హాస్టల్ వద్ద దింపి వెళ్లిపోయారని చెప్పారు. ఈ కేసులో నిందితులపై కిడ్నాప్, అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ భవ్య కిషోర్ వివరించారు.

# అక్షరకలం

తెలుగు దినపత్రిక


# స్పోర్ట్స్



## 20 బంతుల్లోనే వృద్ధిమాన్ సాహా సెంచరీ

టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సాహిల్ చౌహాన్ అనే ఆటగాడి పేరిట ఉంది. సైప్రస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఎస్టోనియా తరఫున ఆడిన సాహిల్ కేవలం 27 బంతుల్లోనే సెంచరీ చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ. అయితే, ఓ టీమిండియా మాజీ ఆటగాడు కేవలం 20 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన సంగతి చాలామంది తెలియదు. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో జరగలేదు. ఇది ప్రతిష్టాత్మక క్లబ్ మ్యాచ్‌లో జరిగింది. ఇంతటి విస్ఫోటక సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్ మరెవరో కాదు వృద్ధిమాన్ సాహా. 2018లో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ నిర్వహించిన %u%20 టోర్నమెంట్‌లో వృద్ధిమాన్ సాహా కేవలం 20 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్లు తలబడ్డాయి. మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన వృద్ధిమాన్ సాహా అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. అంతేకాదు ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టి కేవలం 20 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తొలి బంతి నుంచే అద్భుతమైన బ్యాటింగ్ కనబరిచిన వృద్ధిమాన్ సాహా.. ఈ మ్యాచ్‌లో 14 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. దీని ద్వారా అతను 20 బంతుల్లో 102 పరుగులు సాధించాడు. వృద్ధిమాన్ సాహా చేసిన ఈ అద్భుతమైన సెంచరీ సహాయంతో, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్టు బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్ నిర్దేశించిన 152 పరుగుల లక్ష్యాన్ని కేవలం 7 ఓవర్లలోనే ఛేదించి 10 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. 7 సంవత్సరాల క్రితం వృద్ధిమాన్ సాహా చేసిన ఈ పేలుడు సెంచరీ దేశీయ గడ్డపై ఇప్పటివరకు సాధించిన వేగవంతమైన సెంచరీగా రికార్డుల్లోకి ఎక్కింది. సాహా కెరీర్ విషయానికొస్తే.. 2010లో టీమ్ ఇండియా తరఫున అరంగేట్రం చేసిన వృద్ధిమాన్ సాహా 40 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఆడాడు. ఈ సమయంలో అతడు 56 ఇన్నింగ్స్‌లు ఆడి 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలతో మొత్తం 1353 పరుగులు సాధించాడు. అదేవిధంగా, భారత్ తరపున 9 వన్డేలలోనూ వికెట్ కీపర్‌గా ఆడిన సాహా కేవలం 41 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అందువల్ల, 2014 తర్వాత అతనికి భారత వన్డే జట్టులో అవకాశం రాలేదు. ఈ సంవత్సరం ప్రారంభంలో అన్ని రకాల ఫార్మాట్లకు వీడ్కోలు పలికాడు వృద్ధిమాన్ సాహా. ఇప్పుడు బెంగాల్ అండర్-23 జట్టు కోచ్‌గా కొత్త ఇన్నింగ్స్‌ను స్టార్ట్ చేశాడు.

## బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీని రద్దు చేస్తాం

### అధికారంలోకి రాగానే చర్యలు

### మత్స్యకా ఆందోళనకారులకు బొత్స హామీ

**అనకాపల్లి,**

ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. బుధవారం వైఎస్సార్‌సీపీ బృందం వాళ్లను పరామర్శించి సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన అనంతరం బొత్స మీడియాతో మాట్లాడుతూ.. మత్స్యకారులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని వైఎస్ జగన్‌కు వివరించారు. ఆయన ఆదేశాలతోనే మేం ఇక్కడికి వచ్చాం. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. కూటమి ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండని హెచ్చరించారు. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అంటూ పలువురు బొత్స వద్ద వాపోయారు. ఈ సందర్భంగా మత్స్యకారులున ఉద్దేశిస్తూ బొత్స మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మీ కోరికను నెరవేరుస్తారు. ఈ పోరాటంలో కూటమి ప్రభుత్వం పెడుతున్న కేసులను.. జగన్ అధికారంలోకి వచ్చాక తొలగిస్తారు. మీతో పాటు మేము పోరాటం చేస్తాం. మీకు అండగా మేముంటాం. తప్పు చేసిన కూటమికి శిక్ష తప్పదు. మీరు చెప్పిన ప్రతి మాటను వైఎస్ జగన్ దృష్టికి వెళ్తాం. త్వరలో రాజయ్యపేటకు జగన్ వస్తారని బొత్స తెలిపారు. ఃూజయ్యపేట దీక్షాశిబిరానికి వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లనీయకుండా పోలీసులు ఆంక్షలను విధించారు. అయితే వాటిని దాటుకుని నేతలు అక్కడికి చేరుకున్నారు. దీనిపై బొత్స మాట్లాడుతూ.. రాజయ్యపేట పర్యటనపై అనేక ఆంక్షలు పెట్టారు. కనీస మానవత్వం లేకుండా కూటమి వ్యవహరిస్తోంది. గ్రామస్తులను ఆధార్ కార్డులు చూపించమని అడుగుతున్నారు. ఏమైనా సంఘ విద్రోహశక్తులా అని బొత్స నిలదీశారు.

## అత్యాచారలకు పాల్పడితే కఠిన శిక్షలు

### మహిళల జోలికి వస్తే ఉక్కుపాదంతో అణచివేస్తాం

### గురుకుల పాఠశాల విద్యార్థిని ఘటనపై లోకేశ్

**అమరావతి,**

అత్యాచార ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటనపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యానని తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ నుంచి బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కామాంధుడు.. ఓ నిర్మానుష్య ప్రాంతంలో మైనర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి నిలదీయగా నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నారాయణను అదుపులోకి తీసుకున్నారు. తుని ఘటనపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు స్పందిస్తూ.. నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కిడ్నాప్, అత్యాచారం కిందకు వచ్చే వివిధ కఠిన సెక్షన్లు నమోదు చేశామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేశామని.. సాయంత్రానికి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఏ పార్టీలకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో పార్టీల మధ్య గొడవలు సృష్టించేందుకు వీడియోలు వైరల్ చేస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

## అడిలైడ్ లో కోహ్లీ రానించేనా?

పునరాగమనంలో డకౌట్‌తో తీవ్రంగా నిరాశపర్చిన విరాట్ కోహ్లీ.. మరో కీలక పోరుకు సిద్ధమయ్యాడు. అచ్చొచ్చిన మైదానంలో ప్రత్యర్థికి చుక్కలు చూపించేందుకు రెడీ అవుతున్నాడు. నాలుగున్నర నెలల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ.. పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్ డకౌటయ్యాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా డక్ వర్త్ లూయిస్ పద్దతిన 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. అడిలైడ్ వేదికగా గురువారం రెండో వన్డే జరగనుంది. ఈ సిరీస్‌లో నిలవాలంటే టీమిండియా ఈ మ్యాచ్ గెలవాలి. లేదంటే మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కోల్పోతుంది. అడిలైడ్ వన్డే గెలవాలంటే కోహ్లీతో పాటు రోహిత్ శర్మ రాణించాలి. అయితే



అడిలైడ్‌లో కోహ్లీ రికార్డ్స్ బాగున్నాయి. అడిలైడ్ వేదికగా మూడు ఫార్మాట్లలో కలిపి 15 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ.. 65 సగటుతో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి. ఇక్కడ ఇప్పటి వరకు 4 వన్డేలు ఆడిన కోహ్లీ 61 సగటుతో 244 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. దాంతో కోహ్లీ నుంచి మరో సెంచరీ వస్తుందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అడిలైడ్ వేదికగా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా



కూడా కోహ్లీ కొనసాగుతున్నాడు. 975 పరుగులతో అతను టాప్ స్కోరర్‌గా నిలవగా.. సర్ డాన్ బ్రాడ్‌మన్ (970), స్టీవ్ స్మిత్(934), గ్రేగ్ చాపెల్(747), షేన్ వాట్సన్(729), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (687) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ జాబితాలో బ్రాడ్‌మన్ మినహా మిగతా బ్యాటర్లంతా కోహ్లీ కంటే ఎక్కువ ఇన్నింగ్స్ ఆడారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా అడిలైడ్ వేదికగా చివరిసారిగా ఆడిన కోహ్లీ.. ఈ డే/నైట్ టెస్ట్‌లో తీవ్రంగా నిరాశపర్చాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 7, 11 పరుగులు మాత్రమే చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న కోహ్లీ, రోహిత్‌లకు ఈ మ్యాచ్ అగ్ని పరీక్షగా మారింది. ఈ మ్యాచ్‌లో రాణిస్తేనే వారిపై ఒత్తిడి తగ్గనుంది. లేదంటే విమర్శలు రెట్టింపు అవుతాయి.

## బ్రాడ్ ఎవాన్స్ టెస్ట్ క్రికెట్‌లో కొత్త రికార్డు

జింబాబ్వే ఆల్ రౌండర్ బ్రాడ్ ఎవాన్స్ టెస్ట్ క్రికెట్‌లో కొత్త రికార్డు సృష్టించాడు. కేవలం 9.3 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే టాస్ గెలిచి ఆఫ్ఘనిస్తాన్‌పై బౌలింగ్ ఎంచుకుంది. దీని ప్రకారం, మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు మంచి ఆరంభాన్ని ఇచ్చింది. కానీ 77 పరుగుల వద్ద 2వ వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత ఆఫ్ఘన్ బ్యాట్స్‌మెన్స్ పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఫలితంగా, ఆఫ్ఘనిస్తాన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 127 పరుగులకు ఆలౌట్ అయింది. ఆఫ్ఘనిస్తాన్ జట్టు తక్కువ స్కోరు సాధించడానికి ప్రధాన కారణం బ్రాడ్ ఎవాన్స్. ఈ మ్యాచ్‌లో ఇవాన్స్ 57 బంతులు వేసి కేవలం 22 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో పాటు, జింబాబ్వే తరపున ఒక టెస్ట్ మ్యాచ్‌లో అత్యల్పంగా 5 వికెట్లు తీసిన రికార్డును కూడా అతను సృష్టించాడు. గతంలో ఈ రికార్డు జింబాబ్వే మాజీ కెప్టెన్ హీత్ స్ట్రీక్ పేరిట ఉండేది. 2001లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో స్ట్రీక్ 27 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. దీనితో, జింబాబ్వే తరపున ఒక టెస్ట్‌లో అతి తక్కువ పరుగులకు ఐదు వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. 24 సంవత్సరాల క్రితం నెలకొల్పిన రికార్డును బ్రాడ్ ఎవాన్స్ ఇప్పుడు బద్దలు కొట్టాడు. ఆఫ్ఘనిస్తాన్‌పై కేవలం 22 పరుగులకు 5 వికెట్లు పడగొట్టి అతను కొత్త చరిత్ర సృష్టించాడు. దీనితో, జింబాబ్వే తరపున అతి తక్కువ పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసిన బౌలర్‌గా బ్రాడ్ ఎవాన్స్ నిలిచాడు.

## గూగుల్ రాకతో విశాఖకు మహర్దశ

### జగన్‌కు గూగుల్ రావడం ఇష్టం లేదు

### బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్

**విశాఖపట్నం,**

గూగుల్ ఎఐ డేటా సెంటర్ ఏర్పాటుతో ప్రపంచం మొత్తం మాట్లాడుకు నే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారనుందని బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ అన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఇవాళ విశాఖపట్నంలో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవ్ పలు కామెంట్స్ చేశారు. ప్రపంచం మొత్తం మాట్లాడుకునే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారిందన్న మాధవ్.. విశాఖ గ్లోబల్ కేపిటల్‌గా మారబోతుందని చెప్పారు. గూగుల్ ఎఐ హబ్ విశాఖకు రావడం గొప్ప పరిణామమని చెప్పిన మాధవ్.. ప్రతిపక్షాలు ప్రగతిని ఓర్వలేక మాట్లాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మాధవ్ విమర్శించారు. ప్రియాంక్ ఖర్గే.. స్కెవింజింగ్, పెరసైట్ పదాలు ఉపయోగించడం దారుణమని మాధవ్ అన్నారు. వైసీపీ విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతించడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డికి విశాఖకు గూగుల్ పెట్టుబడులు రావడం ఇష్టంలేదనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'గూగుల్‌ను స్వాగతిస్తూ జగన్ కనీసం ఒక్క ట్వీట్ కూడా చేయలేదు. గూగుల్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తుంటే వైసీపీ ఎందుకు స్వాగతించడం లేదో సమాధానం చెప్పాలి. ప్రపంచంలో దిగ్గజ సంస్థలకు 40 శాతం సర్వీస్ ప్రొవైడర్లుగా తెలుగువారు ఉన్నారు. విశాఖ కేంద్రంగా యువతకు మంచి అవకాశాలు రాబోతున్నాయి. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడులు పెద్ద మొత్తంలో వస్తున్నాయి. సెమి కండక్టర్స్ కు ఏపి కేపిటల్ గా మారబోతుంది. గూగుల్.. అమెరికా వెలుపల పెద్ద మొత్తంలో విశాఖలోనే పెట్టుబడులు పెడుతోంది. విశాఖలో 1.3 లక్షల కోట్లతో గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంది. విశాఖలో నూతన శకం ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే సీపీ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసుకున్నాము.' అని మాధవ్ చెప్పారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలు

### అబద్దాలతో దబాయించడం

### చంద్రబాబుకు అలవాటు

### పోస్టర్ రిలీజ్ చేసిన వైకాపా

### నేత సజ్జల తదితరులు

**అమరావతి**

ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలకు వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ధర్నాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నేతలు పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, అరుణ్ కుమార్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ హయాంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. అబద్దాలు చెప్పి దబాయించడం చంద్రబాబు అలవాటే. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకిస్తున్నారు. వైఎస్ జగన్ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేశారు. కోవిడ్ తర్వాత ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. కూటమి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుంది. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ దుర్మార్గ చర్య. దీనిపై ప్రజల్లో కూడా వ్యతిరేకత బాగా పెరిగింది. ప్రభుత్వం వెనక్కు తగ్గే వరకు పోరాటం చేస్తాం. ఇది రాజకీయాల కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే. ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నిరసన ర్యాలీలు చేస్తాం. ప్రజాస్వామ్య వాదులంతా హాజరు కావాలని కోరుకుంటున్నాం. ఇప్పటికే కోటి సంతకాల సేకరణ ఉధృతంగా జరుగుతోంది. ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. స్వచ్ఛందంగా ప్రజా సంఘాలు, మేధావులు ఈ పోరాటంలో పాల్గొంటున్నారు. అందులో భాగంగానే ఈనెల 28న అసెంబ్లీ నియోజకవర్గాలలో ర్యాలీలు చేయబోతున్నాం. తర్వాత నవంబర్ 12న జిల్లా కేంద్రాలలో కూడా ర్యాలీలు చేస్తాం. కోటి సంతకాలు పూర్తి చేసుకుని వాటిని నవంబర్ 23న జిల్లాలకు తరలిస్తాం. అనంతరం కేంద్ర కార్యాలయానికి వస్తాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణను ఆపాలి. పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్యం, వైద్య విద్యను అందించాలన్నది వైఎస్ జగన్ ఉద్దేశం. అందుకే 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతాయి. ఒక్కరోజులో ఏ కాలేజీ పూర్తి కాదు. ఎయిమ్స్ లాంటి సంస్థ పూర్తవటానికే తొమ్మిదేళ్లు పట్టింది. పులివెందుల కాలేజీ పూర్తయినా చంద్రబాబు సీట్లు రాకుండా అడ్డుకున్నారు. పాడేరు కాలేజీకి 50 సీట్లు చాలని మిగతావి రాకుండా అడ్డుకున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు చొప్పున నాలుగైదేళ్లు ఖర్చు చేస్తే కాలేజీలన్నీ అందుబాటులోకి వస్తాయి. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని చంద్రబాబు కొత్త భాష్యం చెప్తున్నారు. లాభాల కోసమే ప్రైవేటు వ్యక్తులు మెడికల్ కాలేజీలతో వ్యాపారం చేస్తారు. ఇప్పటికే ఎవరెవరికి ఏ కాలేజీని దోచి పెట్టాలో నిర్ణయం తీసుకున్నారు. ఇక పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. ఇలాంటి విధ్వంసాన్ని ఏపీలో ఎప్పుడూ చూడలేదు. కానీ, తన మీడియా పవర్‌తో ఎదుటి వారిపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు.

## శ్రీలంలో మున్సిపల్ ఛైర్మన్ కాల్చివేత

**కొలంబో,**

శ్రీలంకకు చెందిన ఓ రాజకీయ నేత పార్టీ ఆఫీస్‌లో దారుణ హత్యకు గురయ్యారు. వెలిగామా కౌన్సిల్ ఛైర్మన్ లసంత విక్రమశేఖర (38) బుధవారం తన కార్యాలయంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సమయంలో ఇద్దరు దుండగులు ఆఫీస్‌లోకి చొరబడ్డారు. తమ వద్ద ఉన్న గన్‌తో విక్రమశేఖరపై పలురౌండ్లు కాల్పులు జరిపారు. అనంతరం పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన విక్రమశేఖరను ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని.. దుండగుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు. దాడికి కారణాలు తెలియాల్సి ఉంది. వెలిగామా కౌన్సిల్ నియంత్రణపై ప్రతిపక్ష సామాగి జన బలవేగయ (ఃూఏః) పార్టీకి అధికార పార్టీ 'నేషనల్ పీపుల్స్ పవర్' పార్టీకి మధ్య తీవ్ర పోరు ఉన్న నేపథ్యంలో కౌన్సిల్ ఛైర్మన్ హత్యకు గురికావడం అక్కడి రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే



: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసింది లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15 మీటర్లు వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు


: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ొా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# యూత్‌ఫుల్‌గా ఏ కప్ ఆఫ్ టీ

మనోజ్‌కృష్ణ తన్నీరు, జయశ్రీ జంటగా నటిస్తున్న చిత్రం 'ఎ కప్ ఆఫ్ టీ'. ఎఫ్పీ రోజర్స్, నిఖిత రావు దర్శకత్వం వహిస్తున్నారు. మనోజ్‌కృష్ణ, నవీన్‌కృష్ణ నిర్మాతలు. ఈ చిత్రం నుంచి 'వాట్ హాపెండ్..' అనే ప్రమోషనల్ గీతాన్ని విడుదల చేశారు. పెద్ద సినిమాల వల్ల చిన్న సినిమాలు ఎలా ఎఫెక్ట్ అవుతున్నాయనే అంశాన్ని ఈ పాటలో ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశామని నిర్మాత తెలిపారు. ఓ కాలేజీ యువకుడి జీవితానికి అద్దం పట్టే చిత్రమిదని, నేటి యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుందని, ఇందులో అందమైన ప్రేమకథ కూడా ఉంటుందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: కమల్ నాబ్, సంగీతం: కార్తీక్ రోడ్రిగెజ్, రచన-దర్శకత్వం: ఎఫ్ఫీ రోజర్స్, నిఖిత రావు.

# డబ్బుకోసం రాజీపడలేను


జాబు సాటిశ్ఫాక్షన్ కంటే జేబు సాటిశ్ఫాక్షన్‌కే ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంటారు చాలామంది. కానీ.. ప్రముఖ నటుడు పరేష్ రావెల్ అందుకు భిన్నం. పాత్ర నచ్చకపోతే అది ఎంత పెద్ద సినిమా అయినా.. నిర్ధాక్షిణ్యంగా 'నో' చెప్పేస్తారాయన. రీసెంట్‌గా ఓ సినిమా విషయంలో అదే జరిగింది. వివరాల్లోకెళ్తే.. అజయ్ దేవగన్ 'దృశ్యం' ఫ్రాంచైజీ బాలీవుడ్‌లో ఎంత విజయం సాధించిందో తెలిసిందే. ప్రస్తుతం ఈ ఫ్రాంచైజీ నుంచి 'దృశ్యం 3' రాబోతున్నది. ఈ సినిమాలో ఓ కీలక పాత్రకు పరేష్ రావెల్‌ని అడిగారు. కానీ ఆయన కథ, పాత్ర విని సున్నితంగా తిరస్కరించారు.





# జో లాలి జో..

సుధీర్‌బాబు, సోనాక్షిసిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకులు. నవంబర్ 7న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో శనివారం 'జో లాలి జో' అనే పాటను విడుదల చేశారు. రాజీవ్‌రాజ్ స్వరపరచిన ఈ పాటకు శ్రీమాన్ కీర్తి సాహిత్యాన్ని అందించారు. పావని వాసా, రాజీవ్ రాజ్ ఆలపించారు. ఈ లాలి పాట ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది. దుష్టశక్తికి, దైవత్వానికి మధ్య జరిగిన పోరాటం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, ఇందులో హీరో సుధీర్‌బాబు లోకరక్షకుడి పాత్రలో కనిపిస్తాడని దర్శకుడు తెలిపారు.



# అది మాత్రం సస్పెన్స్

జయాపజయాలను పట్టించుకోకుండా సినిమాలు చేసుకుంటూ పోతుంటారు మలయాళ మందారం అనుపమ పరమేశ్వరన్. ఇటీవలే 'కిష్కింధపురి' రూపంలో విజయాన్ని కూడా తన ఖాతాలో వేసుకున్నారామె. వచ్చే ఫిబ్రవరికి అనుపమకు 30ఏళ్లు నిండుతాయి. ఈ విషయంపై ఓ ఇంటర్వ్యూలో ప్రస్తావిస్తూ.. పెళ్లి గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు అనుపమ. 'పెళ్లి చేసుకుంటాను. కానీ దానికి టైమ్ ఉంది. చేసుకుంటే మాత్రం కచ్చితంగా లవ్‌మ్యారేజే చేసుకుంటా. అది కూడా ఇంట్లోవాళ్లను ఒప్పించి చేసుకుంటా.' అని చెప్పారు అనుపమ. ఇంతకీ ప్రేమలో ఉన్నట్టా? లేనట్టా? అనడిగితే.. 'అది మాత్రం సస్పెన్స్..' అని సింపుల్‌గా సమాధానమిచ్చారు అనుపమ పరమేశ్వరన్. ప్రేమ వివాహం చేసుకుంటానని చెప్పడం ద్వారా ఇప్పటికే తను ప్రేమలో ఉన్నట్టు చెప్పకనే చెప్పిందంటూ కొందరు నెటిజన్లు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే.. ఈ ఒక్క ఏడాది ఇప్పటివరకూ అన్ని భాషలూ కలిపి అనుపమ నటించిన ఆరు సినిమాలు విడుదలయ్యాయి. హీరోయిన్లలో ఇది నిజంగా రికార్డ్.



# ప్రేక్షకాదరణ వల్లే ఇది సాధ్యమైంది

'డ్యూడ్' కలెక్షన్లు వందకోట్లు క్రాస్ చేసింది. ప్రేక్షకాదరణ వల్లే ఇది సాధ్యమైంది. నా లవ్ టుడే, డ్రాగన్ చిత్రాలను ఆదరించారు. 'డ్యూడ్'తో నాకు హ్యాట్రిక్ విజయాన్ని అందించారు. మీ సపోర్ట్‌కి ఎప్పటికీ నా కృతజ్ఞతలు.' అని ప్రదీప్ రంగనాథన్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'డ్యూడ్'. మమితా బైజు కథానాయిక. కీర్తిశ్వరన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యర్నేని నిర్మించిన ఈ చిత్రం ఇటీవలే విడుదలైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన థ్యాంక్స్ మీట్‌లో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడారు. ఇది మరింత స్పెషల్ మూమెంట్ అని, వందకోట్ల వసూళ్లు క్రాస్ చేయడం సామాన్యమైన విషయం కాదని కథానాయిక మమితా బైజు పేర్కొన్నారు. ఇది తమ సంస్థకే మెమొరబుల్ ఫిల్మ్ అని నిర్మాత వై.రవిశంకర్ అన్నారు. ఈ కొలాబరేషన్లో అద్భుతమైన విజయం వచ్చినందుకు ఆనందంగా ఉందని దర్శకుడు కీర్తీశ్వరన్ చెప్పారు. ఇంకా ఎస్‌కేఎన్, మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్‌రెడ్డి, రైటర్ కృష్ణ కూడా మాట్లాడారు.






# ప్రేమికుల రోజున ఉస్తాద్?

ఇటీవలే 'ఓజీ'తో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టారు అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్. దీంతో ఆయన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్‌కల్యాణ్‌కు 'గబ్బర్‌సింగ్' వంటి సూపర్‌హిట్ చిత్రాన్ని అందించిన దర్శకుడు హరీష్‌శంకర్ రూపొందిస్తున్న చిత్రమిది కావడంతో.. మళ్లీ అదే మ్యాజిక్ పునరావృతం అవుతుందని అభిమానులు ధీమాగా ఉన్నారు. ఈ సినిమాలో తన షూటింగ్ పోర్షన్‌ను కంప్లీట్ చేశారు పవన్‌కల్యాణ్. ప్రస్తుతం ఇతర తారాగణంపై హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ గురించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ప్రచారంలోకి వచ్చింది.

# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు జట్టు ఎంపిక

### తిరిగి జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ

### కెప్టెన్ గా శుభ్‌మన్ గిల్ కు అవకాశం

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మరోసారి కలిసి చూసే అవకాశం ఉంది. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత వీరిద్దరూ క్రికెట్ మ్యాచ్‌ల్లో అసలు కనిపించలేదు. రిటైర్మెంట్ కారణంగా వీరిద్దరూ ఇతర టీ20, టెస్టు ఫార్మాట్లలో కనిపించడం లేదు. ఈ క్రమంలో వాళ్ల ఫ్యాన్స్ కు హుషారెత్తించే వార్త వచ్చింది. త క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెలెక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఆసీస్‌తో జరగనున్న వన్డే సిరీస్, టీ20 మ్యాచ్‌ల కోసం సెలెక్షన్స్ కమిటీ జట్లను ప్రకటించింది. ఈ క్రమంలో బీసీసీఐ కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇప్పటి వరకు కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి అతని స్థానంలో టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను మైదానంలో చూడటానికి భారత అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఐపీఎల్ మధ్యలో టెస్టు, టీ20 ఫార్మాట్ల నుండి ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ




ఇప్పుడు ఆ నిరీక్షణ ముగిసిన తర్వాత.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అభిమానులకు మరో దెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టును ప్రకటించేటప్పుడు బీసీసీఐ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలతో అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బీసీసీఐ ప్రకటించిన జట్టులో ఎవరెవరికి చోటు కల్పించారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు**

**వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.**

టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

# రవీంద్ర జడేజా అరుదైన ఘనత

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో భారత జట్టు తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో ధోనిని అధిగమించాడు. వెస్టిండీస్‌తో అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో.. నాలుగో సిక్సర్ కొట్టిన తర్వాత రవీంద్ర జడేజా ఈ ఘనత అందుకున్నాడు. ధోని 90 టెస్టుల్లో 144 ఇన్నింగ్స్‌ల్లో 78 సిక్సర్లు కొట్టగా.. జడేజా 86 మ్యాచ్‌ల్లో 129 ఇన్నింగ్స్‌ల్లో 79 సిక్సర్లు బాదాడు. టెస్టుల్లో భారత్ తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు రిషబ్ పంత్, సెహ్వాగ్ ల పేరిట ఉంది. పంత్ 47 మ్యాచ్‌ల్లో 82 ఇన్నింగ్స్‌ల్లో 90 సిక్సర్లు కొట్టాడు. సెహ్వాగ్ 103 మ్యాచ్‌ల్లో 90 సిక్సర్లు బాదాడు. ఆ తరువాత రోహిత్ శర్మ మాత్రమే జడేజా కన్నా ముందు ఉన్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌ల్లో 162 పరుగులకు ఆలౌటైంది. ఆ తరువాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు టీ విరామ సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (68 నాటౌట్), రవీంద్ర జడేజా (50) క్రీజులో ఉన్నారు.




# అహ్మదాబాద్ బాద్ షా భారత్

### తొలి టెస్టులో భారత్ ఘన విజయం

### ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో విజయం

### మూడు రోజుల్లోనే వెస్టిండీస్ చిత్తు

అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఏకంగా 140 పరుగుల తేడాతో గెలుపొందింది. బౌలర్లు సత్తా చాటడంతో రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 146 పరుగులకే ఆలౌటైంది. అలిక్ 38, జస్టిన్ 25 పరుగులు చేశారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్‌దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకు ఆలౌట్ కాగా భారత్ 448/5 పరుగులకు డిక్లేర్డ్ చేసింది.టీమిండియాకు వ్యతిరేకంగా వెస్టిండీస్ బ్యాటింగ్ రెండు ఇన్నింగ్స్‌లలో పూర్తిగా విఫలమైంది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి సమాధానంగా టీమిండియా 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి, తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. 286 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు నుండి మంచి ప్రదర్శన ఆశించినప్పటికీ జట్టు మొత్తం పేకమేడలా కూలిపోయింది. మూడవ రోజు రెండో సెషన్‌లోనే వెస్టిండీస్ కేవలం 146 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తరపున ఎలిక్ అథానాజ్ అత్యధికంగా 38 పరుగులు చేశాడు. జస్టిన్ గ్రేవ్స్ 25 పరుగులు, జైడెన్ సీల్స్ 22 పరుగులు చేశారు. మిగిలిన ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. భారత బౌలర్లు ఈ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్‌లను స్వేచ్ఛగా ఆడకుండా అడ్డుకున్నారు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతిథి జట్టు తరపున ఏ బ్యాట్స్‌మెన్ కూడా హాఫ్ సెంచరీ సాధించలేకపోయారు. రవీంద్ర జడేజా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు చరికొట్టారు. భారత బౌలర్లు సంయుక్తంగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్‌ను తక్కువ స్కోరులకే పరిమితం చేశారు. దీంతో భారత జట్టు సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ విజయం టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల బలాన్ని మరోసారి నిరూపించింది. అలిక్ అథనాజే (74 బంతుల్లో 3 ఫోర్లతో 38), జస్టిన్ గ్రీవ్స్(52 బంతుల్లో 4 ఫోర్లతో 25) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/31) మూడు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా(4/54) నాలుగు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్(2/23)కు రెండు వికెట్లు.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌటైంది. జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహోప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 128 ఓవర్లలో 448/5 పరుగులకు డిక్లేర్ చేసింది. కేఎల్ రాహుల్(197 బంతుల్లో 12 ఫోర్లతో 100), ధ్రువ్ జురెల్(210 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లతో 125, రవీంద్ర జడేజా(176 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 104 నాటౌట్)




సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(100 బంతుల్లో 5 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. వెస్టిండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్(2/90) రెండు వికెట్లు తీయగా.. జైడన్ సీల్స్, వారికన్, పిర్ తలో వికెట్ తీసారు. మరోవైపు దీంతో ఈ మ్యాచ్ అనంతరం డబ్ల్యూటీసీ



పాయింట్ల పట్టికలో భారత్ స్థానం భారత్ తొలుత జూన్?లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. అక్కడ ఇంగ్లాండ్?తో టీమ్‌ఇండియా 5 టెస్టు మ్యాచ్?ల సిరీస్? ఆడింది. ఈ టూర్?లో సమష్టిగా రాణించిన భారత్, 2-2తో సిరీస్?ను సమం చేసుకుంది. ఇందులో రెండిట్లో భారత్ నెగ్గగా, మరో రెండు మ్యాచ్?లలో ఇంగ్లాండ్ విజయం సాధించింది. ఒక టెస్టు డ్రాగా ముగిసింది. ఇక స్వదేశంలో విండీస్?తో టెస్టు సిరీస్?ను ఘనంగా ఆరంభించింది. తొలి మ్యాచ్?లో నెగ్గి 1-0 తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్ విజయంతో భారత్ ప్రస్తుత డబ్ల్యూటీసీలో మూడో విజయం నమోదు చేసింది. దీంతో భారత్ ప్రస్తుతం 55.56 పాయింట్ పర్సెంటేజీతో మూడో స్థానంలో కొనసాగుతోంది. మూడింట మూడు విజయాలు సాధించిన ఆస్ట్రేలియా 100 శాతం పాయింట్ పర్సెంటేజీతో టాప్?లో ఉండగా, శ్రీలంక 66.66 రెండో ప్లేస్?లో ఉంది. ఇవి కాకుండా న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా జట్లు 2025- 27 డబ్ల్యూటీసీ సైకిల్?లో ఇంకా ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు.





# బ్యాటింగ్ వైఫల్యమే మా ఓటమికి కారణం

### వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ అన్నాడు. తాము 50 పరుగుల భాగస్వామ్యాలను కూడా నెలకొల్పలేకపోయామని, తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేయకపోవడం తమ ఓటమిని శాసించిందని చెప్పాడు. అహ్మదాబాద్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రోస్టన్ చేజ్.. తమ జట్టు ప్రదర్శన తీవ్ర నిరాశకు గురి చేసిందన్నాడు.'టాస్ గెలిచి 160 పరుగులకు ఆలౌట్ అయిన తర్వాత కోలుకోవడం చాలా కష్టం. ఇది మేం ఆశించిన ప్రదర్శన కాదు. ముఖ్యంగా భారత్‌లో మేం ఇంకాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేయాలి. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేయడంపై ఫోకస్ పెట్టాలి. ముఖ్యంగా బంతి టర్న్ అవుతున్నప్పుడు, పిచ్ పాడవుతూ.. ఆట నాలుగో, ఐదోరోజు వరకు వెళ్తున్న పరిస్థితుల్లో మేం విఫలమవ్వడం మా విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ విషయంపై ఫోకస్ పెట్టాలి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకునే నిర్ణయం ఏ మాత్రం తప్పుకాదు. వికెట్‌పై కాస్త తేమ ఉన్నప్పటికీ.. ముందు బ్యాటింగ్ చేయాలని అంతా అనుకున్నారు. కానీ ఇది టెస్ట్ వికెట్, తొలి రోజు ఆటలో తేమ ఉండటం సహజం. కానీ బ్యాటర్లు తమ సత్తాను చాటాలి.రెండో కొత్త బంతిని ఎంచుకున్న సమయం కూడా తప్పు కాదు. రెండో కొత్త బంతితోనూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టలేకపోయామని భావిస్తున్నా. బ్యాటర్ల టెక్నిక్‌ను ఇంకాస్త ఎక్కువగా పరీక్షించాల్సింది. వారిని ముందుకు నడిపించేలా ప్రయత్నించాలి. బహుశా స్టంప్స్‌కు మరింత దగ్గరగా బౌలింగ్ చేయాలి. మా ప్రధాన సమస్య బ్యాటింగ్‌లోనే ఉంది. మేం కనీసం 50 పరుగుల భాగస్వామ్యాలను కూడా నమోదు చేయలేకపోయాం. క్రికెట్‌లో బ్యాటింగ్ చేసినా.. బౌలింగ్ చేసినా భాగస్వామ్యాలు కీలకం. బ్యాటింగ్‌లో భారీ భాగస్వామ్యాలు నమోదు చేస్తేనే మాకు విజయం దక్కుతుంది.'అని రోస్టన్ ఛేజ్ చెప్పుకొచ్చాడు.

# రోహిత్, విరాట్ వన్డే ప్రపంచ కప్ ఆడతారా?

ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత్ వన్డే, టీ20 జట్లను ప్రకటించింది. బ్యాటింగ్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు. రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత గిల్‌కు సుదీర్ఘ ఫార్మాట్ కెప్టెన్సీని అప్పగించారు. ఇప్పుడు రోహిత్ శర్మ వన్డే జట్టులో ఉన్నప్పటికీ శుభ్‌మన్ గిల్‌కు జట్టు కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. దాంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడటంపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.ఆస్ట్రేలియాతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు ఇండియా జట్టును ప్రకటించిన తర్వాత చీఫ్ సెలెక్టర్, భారత మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్‌ను ఓ ప్రశ్న ఎదురైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడతారా అని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అగార్కర్ ను అడిగారు. ఈ ప్రశ్నకు సమాధానంగా అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సైతం ప్రస్తుతం దీని గురించి ఏమీ రివీల్ చేయకూడదు అనుకుంటున్నారు' అని తెలివిగా సమాధానం చెప్పారు. కొన్ని రోజుల కిందట బీసీసీఐ మాత్రం రోహిత్, కోహ్లీ లాంటి ఆటగాళ్లు వన్డే ప్రపంచ కప్‌లో కీలకం అవుతారని చెప్పింది. అంటే వారు ఆడే అవకాశం ఉందని పరోక్షంగా చెప్పింది. కానీ తాజాగా అగార్కర్ మాటలు చూస్తే.. వచ్చే వన్డే ప్రపంచ కప్ నాటికి రోకో ధ్వయం ఫిట్ గా ఉండటం ముఖ్యం, ఫాంలోనూ ఉండాలి. ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ సైతం వారి కెరీర్ ను డిసైడ్ చేస్తుందని కొన్ని రోజుల




కిందట బీసీసీఐ నుంచి సమాచారం వచ్చింది.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ 2024లో భారత్‌ను విజేతగా నిలిపిన తర్వాత పొట్ట ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. అదే సమయంలో ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చాడు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనకు ముందు మే 7న రోహిత్ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఐదు రోజుల తర్వాత మే 12న విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. దాంతో వారు ఆడే ఫార్మాట్ వన్డేలు మాత్రమే. ఆ కారణంతోనే ఇటీవల జరిగిన ఆసియా కప్ టోర్నీలో వీరిద్దరూ ఆడలేకపోయారు.వచ్చే వన్డే వరల్డ్ కప్ విజేతగా భారత్ నిలవడానికి.. జట్టులో యువరక్తాన్ని చేర్చుతున్నారు. అదే సమయంలో రోహిత్, కోహ్లీ లాంటి దిగ్గజాలు జట్టులో ఉంటేనే ప్రయోజనం అని గట్టిగా వినిపిస్తోంది. బీసీసీఐ ఏం చేస్తుంది, వన్డే సిరీస్ లలో వీరు చేసే ప్రదర్శన, ఫిట్ నెస్ పైనే వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుందని తెలిసిందే.

# ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకొని స్థిరపడండి..

యువతకు ఎంపీ రఘురాం రెడ్డి పిలుపు

సత్తుపల్లిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ప్రారంభించిన రామసహాయం

ఎమ్మెల్యే రాగమయితో కలిసి అభ్యర్థులకు

ఉద్యోగ నియామక పత్రాలు అందజేత





**అక్షరకలం/ సత్తుపల్లి:**

సత్తుపల్లి: నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని, స్థిరపడాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సత్తుపల్లిలోని రాణి ఫంక్షన్ హాల్ లో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి.. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొత్తం 66 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై.. 13,000 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా.. ఎంపీ రఘురాం రెడ్డి స్వయంగా.. ఆ ప్రక్రియను పరిశీలించి.. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. పెరుగుతున్న జనాభాతో ఉద్యోగ పోటీ విపరీతంగా పెరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. జాబ్ నోటిఫికేషన్లతో ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. ప్రఖ్యాత ప్రైవేట్ కంపెనీల ద్వారా కూడా నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ ద్వారా ఉభయ జిల్లాల్లో అర్హులందరికీ జాబ్ లు వచ్చేలా చూస్తామన్నారు. తద్వారా.. నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు ఊరట లభిస్తుందని అన్నారు. జాబ్ మేళా నిర్వహించిన సింగరేణి సంస్థ, పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయిలను ఎంపీ రఘురాం రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో..: సింగరేణి డైరెక్టర్ తిరుమలరావు, జీఎం షాలేం రాజు, పీఓలు ప్రహ్లాద్, నరసింహారావు, మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరం



**అక్షర కలం /భద్రాచలం**

ఈరోజు పన్నెండుగంటల కు కేసిర్ కాలనీ లో డబుల్ బెడ్ రూమ్ సముదాయం అందు ఉన్న ప్రజలకు లయన్స్ క్లబ్ తరుపున షుగర్ పరీక్షలు చేయటం జరిగినది షుగర్ వ్యాధి ఉన్నవారు లేనివారు ఈ పరీక్షలు చేపించుకొని వారికి ఎంత శాతం షుగర్ ఉందో తెలియచెసిన లయన్స్ క్లబ్ తరఫున సూచనలు సలహాలు చేయడం జరిగినది షుగర్ ఇప్పటివరకు లేదు అనుకుని ఉన్న ఐదుగురు వ్యక్తులకి ఈ కేంద్రంలో షుగర్ నిర్ధారణ చేసి తదుపరి పరీక్షలు జాగ్రత్తలు చెప్పటం జరిగినది ఈ కేంద్రంలో ఈరోజు డెభై మందికి పరీక్షలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం కార్యదర్శి సిద్ధారెడ్డి, లయన్స్ సభ్యులు సోమరౌతు శ్రీనివాస్, హరిచ్చంద్ర నాయక్, పరిమి సోమశేఖర్, జిందా, నరసింహ చారి, పాల్గొన్నారు ప్రగతి దయాగ్నస్టిక్స్ సిబ్బంది మరియు స్థానికంగా ఆవుల సుబ్బారావు, సహకారం అందించారు.




# "స్టీరింగ్" తప్పిన శిక్షణ

### వివిధ అంశాలపై ప్రైవేటు వాహన డ్రైవర్లకు అవగాహన కరవు

### తరచూ ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న జనం

**అక్షరకలం నల్గొండ**

ప్రైవేటు వాహనాలు నడిపే చాలామంది సరైన శిక్షణ తీసుకోకనే స్టీరింగ్ పట్టేస్తున్నారు. సిగ్నళ్లపై అవగాహన లేకపోవడం.. రహదారి భద్రత నిబంధనలు తెలియకపోవడంతో నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఏపి లోని కర్నూలు శివారులో చిన్నటేకూరు చెట్లమల్లాపురం మధ్యలో వి. కావేరి బస్సుకు ప్రమాదం జరిగి 19 మంది అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే. బస్సు డ్రైవర్ ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ఇంతటి ఘోరం జరిగి ఉండేదికాదు.. రహదారిపై ఏదేని వస్తువు అడ్డుగా ఉంటే చాకచక్యంగా వ్యవహరించి తప్పించడం, ఒకవేళ ప్రమాదం జరిగినా వెంటనే స్పందించి ప్రయాణికుల ప్రాణాలకు ఇబ్బందులు లేకుండా చూడడం డ్రైవరు బాధ్యత. ఈ రెండింటిని వి. కావేరి బస్సు డ్రైవరు గాలికొదిలేశారు. అతనికి తగిన శిక్షణ లేకపోవడం.. అవసరమైన విద్యార్హత లేకపోవడం.. ప్రయాణికుల ప్రాణాలు పోవడానికి కారణంగా మారింది.

### ప్రైవేటులో అగమ్యగోచరం...

నల్గొండ జిల్లాలోని ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, స్కూల్ బస్ డ్రైవర్లకు ఏలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎక్కడా నిర్వహించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రమాదాలు జరిగితే తీసుకునే కఠిన నిర్ణయాలపై అవగాహన ఉండటం లేదు. డ్రైవర్లకు ఉన్న అనుభవం.. విద్యార్హత తదితరాలను బస్సుల యజమానులు పట్టించుకోకుండా తక్కువ జీతానికి వస్తే చాలు అతని చేతిలో స్టీరింగ్ పెట్టేస్తున్నారు. ఫలితంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.




### ఆర్టీసీ విధానాలు అనుసరణీయం...

ఆర్టీసీకి సంబంధించి నల్లగొండ రీజియన్ పరిధిలో 7 డిపోలు ఉండగా , మొత్తం 695 బస్సులు ఉన్నాయి. 2220 మంది సిబ్బంది పనిచేస్తూ రోజుకు 2. 80 లక్షల కిలోమీటర్ల మేరకు బస్సులను తిప్పుతున్నారు. ఆర్టీసీ నల్గొండ రీజినల్ పరిధిలోని డ్రైవర్లకు ప్రతి ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలలో శిక్షణ ఇస్తుంటారు. బ్యాచ్ ల వారిగా ప్రతి డ్రైవర్ ఈ శిక్షణ కేంద్రానికి వచ్చి పలు అంశాలపై తర్ఫీదు పొందేలా ప్రణాళిక రూపొందిస్తారు. ఏవైనా చిన్న చిన్న ప్రమాదాలు జరిగినప్పుడు బ్యాచ్ ల వారీగా విభజించి శిక్షణ ఇస్తారు. అంతేకాకుండా రోడ్డు భద్రత వారోత్సవాలు, ఇంధన పొదుపు పక్షోత్సవాలలో డ్రైవర్లకు ఆర్టీసీ నల్గొండ రీజియన్ పరిధిలో శిక్షణ ఇస్తున్నారు. గత ఆగస్టు సెప్టెంబర్ నెలలో

### నల్లగొండ రివిజన్ పరిధిలో సుమారు 250 నుండి 300 మంది డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారు.

బస్సులు నడిపే సమయంలో డ్రైవర్లు పాటించాల్సిన సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తారు. ఏదైనా విపత్తు దానిని ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పిస్తారు. గతంలో జరిగిన వివిధ రకాల ప్రమాద ఘటనలను శిక్షణ కళాశాల శిక్షకులు విశ్లేషిస్తూ డ్రైవర్లకు బోధిస్తారు.

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన ప్రమాదాలు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆర్టీసీకి సంబంధించి 695 బస్సులు ఉండగా ఆర్టీసీకి బస్సు డ్రైవర్లు 780 మంది, అద్దె బస్సులకు సంబంధించి 460 మంది, జేబీఎం డ్రైవర్లు 340 మంది ఉన్నారు. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఆర్టీసీ బస్సులకు సంబంధించి గత ఏడాది కాలం నుండి జరిగిన ఐదు నుండి ఆరు రోడ్డు ప్రమాదాలలో కొందరు ప్రాణాలు కోల్పోయారు. ఇంకా 7 నుండి 8 మేజర్, 10 నుండి 15 మైనర్ ప్రమాదాలు సంభవించాయి. అయితే ఈ ప్రమాదాలు ఆర్టీసీ డ్రైవర్లు వాహనాన్ని నడిపినప్పుడు కాకుండా ప్రైవేటు డ్రైవర్లు వాహనాలు నడిపినప్పుడు జరిగినవి ఎక్కువ ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

### మంచి ఆహారం... మంచి నిద్ర అవసరం

**జానీ రెడ్డి (నల్లగొండ రీజియన్ ఆర్టీసీ ఆర్ఎం)**

డ్రైవింగ్ కు ముందు రోజు డ్రైవర్ విశ్రాంతి తీసుకొని మంచి ఆహారం తీసుకోవాలి. సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కు దూరంగా ఉండాలి. వేరే ఉద్యోగాలతో పోలిస్తే ఇది భిన్నంగా ఉంటుంది. డ్రైవర్లు పూర్తి ఏకాగ్రతతో వాహనాన్ని నడపాల్సి ఉంటుంది. అతివేగం చాలా ప్రమాదకరం. 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతోనే ప్రయాణం చేయాలి. ఏదైనా సమస్య వస్తే చిన్న ప్రమాదం జరిగి బండికి ఇబ్బంది జరుగుతుంది తప్ప ప్రాణాలు పోవు.

# అట్టడుగు జాతుల్లోని ఉద్యమ సూరీడు ఎర్రయ్య

### ఖాజీరామారానికి ఉద్యమ పాఠాలు నేర్పినదే ఆయన

### సమీప గ్రామాల్లోని ఆనవాళ్లు ఇప్పటికీ ఆ చైతన్యమే

### సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**అక్షరకలం నల్గొండ**






అన్ని వర్గాల వారికి అండగా ఉండే కమ్యూనిస్టులో ఖాజీరామారం, అల్లిగూడెం గ్రామాలను వేదికగా చేసుకోని అనాడు అట్టడుగు వర్గాల్లోంచి పుట్టిన ఉద్యమ సూరీడే రుద్రాక్షి ఎర్రయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 3వ వార్డు ఎస్టి కాలనీ రైతు వేదిక దగ్గర కామ్రేడ్ రుద్రాక్ష ఎర్రయ్య 34 వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం దగ్గర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన జ్ఞాపకార్థం నల్లగొండ మండలంలోని ఖాజీరామారం ఎక్స్ రోడ్డులో బస్సు షెల్టర్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసి అనంతరం వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. 90 దశకంలో అట్టడుగు వర్గాల్లో పుట్టిన ఎర్రయ్య పెద్దగా చదువుకోనప్పటికి ఉద్యమ పాఠాలు నేర్చుకొని ఖాజీరామారం, అల్లి గూడెం, తానేదారుపల్లి గ్రామాల్లో ఉద్యమాన్ని నెలకొల్పి సర్పంచ్ గా గెలుపొంది ప్రతి పేదవాడిని గుర్తించి ప్రత్యేకంగా ఒక కొత్త కాలనీ ఏర్పాటు చేసి ఇండ్ల నిర్మాణం చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలవటం ఆదర్శనీయమన్నారు. ఇప్పటికీ ఇక్కడి గ్రామాల ప్రజలు ఆయన్ను మర్చిపోకుండా ఆయన జ్ఞాపకార్థం బస్సు షెల్టర్ నిర్మాణాని కి ముందుకు రావటం హర్షనీయమన్నారు. నాడు కమ్యూనిస్టు ఎదుగుదల చూడలేక కొందరు కాంగ్రెస్ గుండాలు నకిలీ నక్సలైట్లతో చేతులు కలిపి దారుణంగా హత్య గావించటం అప్పట్లో చర్చనీయాంశమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండీ. సలీం, దండంపల్లి సత్తయ్య, చింతపల్లి బయ్యన్న, పెంజర్ల సైదులు, తుమ్మల పద్మ, అనంతుల శంకరయ్య, పోలే సత్యనారాయణ, భీమగాని గణేష్, గంజి నాగరాజు, గౌడ హాస్టల్ అధ్యక్షుడు సుంకరి వెంకటేశ్వర్లు, రుద్రాక్షి రామచంద్రు, యాదయ్య, పాలకూరి యాదయ్య, బూర జానయ్య, నకిరేకంటి జానయ్య, పేరం రామస్వామి, రుద్రాక్షి దుర్గయ్య, నకిరేకంటి శ్రీనివాస్, దొనకొండ రవి కుమార్, కొండూరు రమేష్, గోలి శ్రవణ్ కుమార్, రుద్రాక్షి శ్రీనివాస్, జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

**జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ కి మద్దతుగా, రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ రోజు రహ్మాత్ నగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.**





# పేకాట రాయుళ్లపై రేగోడ్ పోలీస్ ల ఉక్కు పాదం....

## - యువకులు పేకాట మోజులో పడి, కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకోవద్దు....

## - అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి.,



**మెదక్, అక్టోబర్ 26 (అక్షర కలం):-**

ఆల్లాదుర్గ్ సర్కిల్ పరిసరాలలో జూదం ఆడే వారిపై కఠినమైన చర్యలు తప్పవు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి శనివారం సాయంత్రం కొండాపూర్ గ్రామ శివారు లో ఒక షెడ్డులో రేగోడ్ పోలీసులు జరిపిన రైడ్ లో పటాన్ చేరు కు చెందిన నందు మరియు లవ్య,రోహిత్ లు హైదరాబాద్ , పటాన్ చేరు, శంకర్పల్లి, జనవాడ, చేవెళ్ల ,అల్వాల్ ప్రాంతంలో నివసిస్తున్న కొందరు యువకులను పేకాట ఆడించగ వారిని పట్టుకొని ఇక్కడ పేకాట ఆడుతున్న 19 మంది యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది ఇట్టి కేసులో నగదును 2,19,000/- సెల్ ఫోన్లు , కారు ,ఆటో బైక్ అన్నిటిని స్వాధీన పరచుకుని కోర్టులో డిపాజిట్ చేయడం జరుగుతుంది. మెదక్ జిల్లాలో ఎక్కడ పేకాట ఆడిన గట్టి చర్యలు తీసుకోబడును అని జిల్లా ఎస్పీ కూడా చెప్పడం జరిగింది. పేకాట ఆడుకోవడానికి సహకరించిన స్థలమిచ్చిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుంది అట్టి ప్రదేశాన్ని ఆర్డిఓ అనుమతి తీసుకుని సీజ్ చేయడం కూడా జరుగుతుంది. యువకులు పేకాట మోజులో పడి, కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారు అని యువకులందరూ క్రమశిక్షణతో మెలగాలని సిఐ రేణుక రెడ్డి తెలపడం జరిగింది. రేగోడ్ మండలం, అల్లాదుర్గ్ సర్కిల్ పరిస రాలలో జూదం ఆడే యువకులపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**వలిగొండ అక్టోబర్ 26 అక్షరకలం:**


మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల ఉపేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం జరిగిన ఆయన దశదినకర్మకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి సౌజన్యంతో క్వింటాల్ బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నోముల మల్లేష్,మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కందుల శీను,కొండం అశ్విన్ కుమార్,ఖమ్మంపాటి రమేష్,కందుల మహేష్,కదిరేణి స్వామి,కందుల బిక్షపతి, కందుల అంజయ్య,కందుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.


# పత్తి మిల్లులో వే బ్రిడ్జ్ తూకంపై రైతులకు సందేహాలు.

**నివృత్తి చేయాలని రైతుల డిమాండ్.**

అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి - అక్టోబర్- 26

మక్తల్: రైతులకు పత్తి పంట చేతికి రావడంతో ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ)అద్వ ర్యంలో రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయడా నికి పత్తి మిల్లు కేంద్రాలను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆయా ప్రాంతంలో ఉన్న కాటన్ మిల్లుల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వే బ్రిడ్జ్ తూకాలో మోసాలు.సీసీ కెమెరాలు.అగ్నిమాపక నిరొధక సౌకర్యాలు ఉన్న కాటన్ మిల్లులోనే నే పత్తి కోనుగోలుకు ఎంపిక చేసి పత్తిలో 12శాత కన్న ఎక్కువ తేమా ఉన్న ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే పత్తిని కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిబంధనలు పేట్టింది. దీనితో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాని మక్తల్ మండలం లోని లింగంపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న కాటన్ మిల్లులో గత సంవ త్సరం మిల్లులో ఉన్న వే బ్రిడ్జిలో తూకంలో తేడాలు ఉన్నాయని రైతులను మోసం చేస్తు న్నారని. రైతులు పెద్ద ఎత్తున గోడవ చేయడం జరిగింది. మాగనూరు మండలంలోని ఓ రైతు ట్రాక్టర్ లో పత్తిని లోడ్ చేసుకొని ప్రైవేటుగా వేబిడ్జిలో తూకం చేస్తే 9130 బరువు వచ్చినట్లు రిసిప్ట్ తీసుకున్న రైతు లింగంపల్లి గ్రామపంచాయతీలో ఉన్న కాటన్ మిల్లులో పత్తి అమ్మకానికి తీసుకేళ్లి అక్కడ ఉన్న వే బ్రిడ్జిలో తూకం చేస్తే 980 బరువు తూకం రావడంతో తూకంలో మోసం వచ్చిందని ఆ రైతు దాదాపు గంట పాటు రైతులకు యజమా నులకు గొడవ జరిగింది. పోలీసులు జోక్యం చేసుకున్నారు.తీరా తూనికల కొలతల అధికార్లకు ఫిర్యాదు చేయడం వారు సంఘటన స్థలానికి వచ్చి వచ్చి వే్బ్రిడిని తనిఖీలు చేయడంతో రైతు తీసుకొచ్చిన ట్రాక్టర్ లోడును వే బ్రిడ్జ్ పై ఉంచి దూకం వేయడంతో దాదాపు 50 కిలోల తూకం తేడా ఉందని తూనికల కొలతలు అధికారులు గుర్తించారు. తీరా ఆ వే బ్రిడ్జి ను తనిఖీ చేయగా.నాల్గు సంవత్సరం క్రితం మిల్లు ప్రారంభంలో వేసిన వే్బ్రిడ్జి ను ప్రతి సంవత్సరం తూనిఖలకోలతల అధికారులతో తనిఖీ చేసి సర్టిఫికెట్ తీసుకో వాలన్న నిబంధనకు గాలికి వదిలేసి రెండు సంవత్సరాలు తప్పుడు దూకంతో రైతుల నుండి పత్తిని సేకరించీ మిల్లు యజమాని లబ్ధి పొందాడు. అయితే వే బ్రిడ్జిలు ఫస్ట్ .సెకండ్ .థర్డ్ .స్టెప్పులో





బరువును ఎక్కడ ఉంచిన ఒకే రకమైన తూకం రావాలి కానీ ఆ పత్తి మిల్లులో ఉన్న వే బ్రిడ్జిలో తేడాలు రావడంతో రైతులను మోసం చేసినందుకు వే బ్రిడ్జిలో మోసాలు ఉన్నందుకు మిల్లు యజమానికి దాదాపు రెండు లక్షల రూపాయల ఫైన్ వేసి మిల్లులో పత్తి కొనుగోలుని నిలిపివేశారు, అయితే సోమవారం రోజు మక్తల్ మండలంలో లింగంపల్లి. గుడిగండ్ల గ్రామం దగ్గర ఉన్న పత్తి మిల్లులో కొనుగోలు కేంద్ర ప్రారంభించడానికి మంత్రి వాకిటి శ్రీహరి సిద్ధమయ్యారు. ప్రస్తుతం లింగంపల్లి దగ్గర ఉన్న పత్తి మిల్లులో వే బ్రిడ్జ్ ను తూనికల కొలతల అధికార్లనుడి ఈ సంవత్సరం వే్బ్రిడ్జి ని తనిఖీ చేసి తూకాలో ఎలాంటిమోసాలు లేవని నిరూపించే సర్టిఫికెట్ ను బహిర్గతం చేసి రైతులకు ఉన్న అనుమానాలను మంత్రి వాకిటి శ్రీహరి నివృత్తి చేయాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

# ప్రకృతి వైద్యం అందించడం అభినందనీయం










## జాబ్ మేళాలకు ప్రభుత్వపరంగా సహకరిస్తాం

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లాలో విస్తృత పర్యటన

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26:**

నేటి కాలంలో ప్రజలకు ప్రకృతి వైద్యం అందించడం చాలా గొప్ప విషయమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిర్వాహకులను అభినందించారు. ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలోని చెన్నూరు మండలంలో శివ లింగాపూర్ గ్రామంలో సత్వ ప్రకృతి వైద్య ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ, చెన్నూరు ప్రాంతంలో ఇలాంటి వైద్య సేవలు అందించడం చాలా ఆనందంగా ఉందని, నేచురల్ లైఫ్ ను మనం ఈ కాలంలో వాడుకోవడం లేదన్నారు. ప్రస్తుతం అన్నింటిలో రసాయనాలు విపరీతంగా వాడకం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి మంచిగా అభివృద్ధి చెంది, న్యాచురల్ పద్ధతిలో వైద్యం అందించి, రోగుల నివారణకు కృషి చేయాలన్నారు. అనంతరం చెన్నూరు పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్త నరేష్ సోదరి వివాహ మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా చెన్నూరు మండలంలోని దుగ్నేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చెలిమల బాపు రెడ్డి ప్రథమ వర్ధంతికి హాజరై, బాపు రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చెన్నూరు పట్టణంలోని మధున పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి, మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఎంపి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో ఏఎంసి మైదానంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, సింగరేణి డైరెక్టర్ పిపి వెంకటేశ్వర్లు, మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో దాదాపు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం గర్వకారణం అని తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 3000 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా, వివిధ కంపెనీలు సుమారు 1500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఆనందదాయకమని సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి జాబ్ మేళాలను సింగరేణి యాజమాన్య సహకారంతో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఇతర ప్రాంతాల్లో సైతం నిర్వహిస్తే, మరి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ జాబ్ మేళాలకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల తాను ఐక్యరాజ్యసమితి సమావేశంలో దేశ ప్రతినిధిగా పాల్గొనగా, ఆ సమావేశంలో దేశంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితులు, నిరుద్యోగ సమస్యపై వివరంగా మాట్లాడానని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న నైపుణ్యం గల యువత, ప్రపంచ స్థాయిలో ప్రతిభను చాటగల సామర్థ్యం కలిగి ఉన్నారని తెలిపారు. తదనంతరం కాసీపేట మండలంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే లు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, యువత సమాజ భవిష్యత్తు అని, క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, టీం స్పిరిట్ పెరుగుతాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, శారీరక, మానసిక ఆరోగ్యంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువత క్రీడల పట్ల చూపుతున్న ఆసక్తి ప్రశంసనీయమన్నారు. క్రీడలతో సామాజిక సమైక్యత, స్నేహభావం బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 29 న కలెక్టరేట్ ముట్టడి

## బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్

**అక్షరకలం నల్గొండ**



విద్యార్థుల ఫీజ్ రీయాంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయలని డిమాండ్ చెస్తు రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు ఈనెల 29న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముట్టడికి నల్గొండ జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతాం..

## టిడబ్లుజెఎఫ్ ఆమనగల్ బ్లాక్ అద్యక్షులు దరువుల శంకర్

**అక్షర కలం,ఆమనగల్లు :**

టిడబ్ల్యూజేఎఫ్ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు.ఆదివారం ఆమనగల్ పట్టణ కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులకు అక్రిడేషన్స్,హెల్త్ కార్డు,ఇండ్ల ప్లాట్ల కొరకై టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సాధించేవరకు పోరాడుతామని అన్నారు.ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.జర్నలిస్టులంతా ఐక్యతతో ముందుకు సాగి మనకు దక్కాల్సిన హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందించేలా పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేసిన జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు యూనుస్,టిడబ్లుజెఎఫ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి నరేష్,బ్లాక్ గౌరవ అధ్యక్షులు నర్సింహ్మ,ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి,కోశాధికారి యాదగిరి,సంఘం సభ్యులు తూర్పు శ్రీను,హా ఫీజ్,శేఖర్,ఇమ్రాన్, ఖలీమ్,యాదగిరి,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ ను వెంటనే విడుదల చేయాలి

## బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్

**అక్షరకలం నల్గొండ**



ఇంజినీరింగ్, డిగ్రీ, పిజి తదితర కాలేజి కోర్సులు చదివే 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు గత రెండు సంవత్సరాల నుండి ఇవ్వాల్సిన ఫీజులు బకాయిలు 5వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్షిప్ రెండు రెట్లు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వా%శీ% బీసీలకు బడ్జెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలను చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. క్లాసుల నుంచి బయటకు పంపి ఎండలో నిలబెట్టి అవమాన పరుస్తున్నారని ఆవేదన చందారు. అంతే కాక కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీని మూలంగా బీఈ, బీటెక్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇంక రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం విద్యార్థులకు కూడా ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన తర్వాత విద్యార్థులకు ఫీజు తిరిగి ఇస్తామని అంటున్నారని తెలిపారు. ఫీజులు కట్టలేక పోతే క్లాసులకు రానివ్వటం లేదు. దీని మూలంగా విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. పిజి కోర్సులలో సీట్లు పొందిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందినవారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. దీంతో విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పేద కులాలు చదువుకుంటే సంపన్న వర్గాల దోపిడీ పాలన అంతమవుతుందని, చదువు ద్వారా పేద కులాలలో చైతన్యం పెరిగి రాజ్యాదికరం దిశగా ఉద్యమాలు వస్తాయని పాలకులు భయపడుతున్నారని అన్నారు. ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బిసి, ఇబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని కోరారు. 10 వేల ర్యాంకు వరకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ మిగతా వారికి కేవలం 35 వేలు మంజూరు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగ్ నరేష్ గౌడ, కన్నబోయిన రంజిత్ యాదవ్, జక్కల పరమేష్, ఆవుల ప్రశాంత్, సతీష్, పృథ్వీరాజ్, అంద రాకేష్, ఎర్రబోయిన గణేష్, నిఖిల, తదితరులు పాల్గొన్నారు.

# వారాహి శక్తిపీఠం ఆలయ,స్నేహ వృద్ధాశ్రమం నిర్మాణానికి భూమి పూజ.





**అక్షర కలం నల్లగొండ**

జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లి శివారులో నూతనంగా నిర్మించే శ్రీశ్రీశ్రీ వారాహి శ్రీ శక్తి పీఠం ఆలయ నిర్మాణానికి, స్నేహ వృద్ధాశ్రమం ఆదివారం వేదమూర్తుల వేద పండితుల మంత్రోచ్చరణాల నడుమ భక్తిశ్రద్ధలతో భూమి పూజ నిర్వహించారు. ఆలయంలో వారాహి అమ్మవారు, లలితాంబికా దేవి, రాజ్యశ్యామల, కాలభైరవుడు, విగ్నేశ్వర విగ్రహాల ప్రతిష్టాపనకు ఐదు రకాల హెూమాలను నిర్వహించారు. పీఠాధిపతి స్వామి ఈశ్వర నందగిరి, ఉత్తరాధికారి మహర్షి తొర్ల రమేష్ బాబు సమక్షంలో హెూమాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఈ ఆలయము రాబోయే రోజుల్లో భక్తుల విశ్వాసం పొందుతూ దేదీప్యమానంగా వెలుగొందుతూ ప్రసిద్ధి పొందుతుందన్నారు. అమ్మవారి వలన ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షురాలు గంట్ల లక్ష్మి, కార్యదర్శి అక్కెనపల్లి కిరణ్, కోశాధికారి మందడి సురేందర్ రెడ్డి, సభ్యులు ఆలంపల్లి గోవర్ధనగిరి, రావుల శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి శ్రీనివాసరావు, అరుణ,లతా, పాల్గొన్నారు. .

# ఎల్వోసి చెక్కు అందజేత



**యాదాద్రి అక్టోబర్ 26 అక్షరకలం:**

యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన కొరకొప్పుల సత్తయ్య గౌడ్,కాలు సర్జరీ కోసం పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ లో చికిత్స కొరకు,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 75 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైస్ రాజేష్,చొల్లేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్,చొల్లేరు గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది శ్రీనివాస్ గౌడ్,రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ , మహ్మద్ జానీ,ఎర్రగుంట స్వామి,కొరకోప్పుల ప్రవీణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు..

# డిసిసి అధ్యక్ష రేసులో కార్మిక నేత కాంపెల్లి సమ్మయ్య

**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 26:**



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పట్టణానికి చెందిన కార్మిక నేత ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య దరఖాస్తు చేసుకొని, అధ్యక్ష పదవి రేసులో నిలిచారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు ఐఎన్టియుసి, కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, డిసిసి అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ఏఐసిసి పరిశీలకులు డాక్టర్ నరేష్ కుమార్, వారి బృందానికి ఈ మేరకు సమ్మయ్య దరఖాస్తును అందజేసి, ఇంటర్వ్యూకు సైతం హాజరయ్యారని, సింగరేణి సీనియర్ కార్మిక నేతగా ఆయనకు డిసిసి పదవి దక్కే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దరఖాస్తులను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు పరిశీలిస్తున్నారని, అధిష్టానం పరిశీలనలో సమ్మయ్య పేరు ముందంజలో ఉన్నదని తెలిపారు. డిసిసి అధ్యక్ష పదవి అర్హతలకు ఈ సారి పార్టీ అధిష్టానం పలు నిబంధనలు విధించిందని, ఐఎన్టియుసి కేంద్ర ఉపాధ్యక్షునిగా బెల్లంపల్లి రీజియన్ లో సమ్మయ్య కు విస్తృత పరిచయాలున్నాయని, ఇది ఆయనకు కలిసి వచ్చే అంశం అని, జిల్లాలో నలుమూలలున్న కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని పోయే నాయకుడు సమ్మయ్య అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం కాంపెల్లి సమ్మయ్య కే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఏకల సత్యనారాయణ, ఆరకొండ ఆంజనేయులు, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నూనె సాంబయ్య, కేకే ఓసిపి పిట్ కార్యదర్శి డి మల్లికార్జున్, కేకే ఓసిపి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి జే నరసింహా రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# గృహహింస అంటే కేవలం శారీరక హింస మాత్రమే కాదు

## సఖ్యత ఫ్యామిలీ కౌన్సిలింగ్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26:**



ఒక మహిళ తన ఇంట్లో, కుటుంబంలో లేదా సంబంధాలలో ఏదైనా విధమైన హింస, దుర్వినియోగం, లేదా అవమానాన్ని ఎదుర్కొంటుంటే,
ఆమెకు చట్టపరమైన రక్షణ, న్యాయం, గౌరవప్రద జీవితం అందించడమే.
గృహ హింస" అంటే ఏమిటి?
ఈ చట్టం ప్రకారం, గృహ హింస అంటే కేవలం శారీరక హింస మాత్రమే కాదు. మహిళపై కింది నాలుగు రకాల హింసలు జరిగితే అవన్నీ గృహ హింస గానే పరిగణించబడతాయి.
1. శారీరక హింస
కొట్టడం, తన్నడం, నెట్టడం
గాయపరచడం, కత్తితో బెదిరించడం
ఆహారం ఇవ్వకపోవడం, ఇంటి నుండి బయటకు తీయడం మొదలైనవి.
2. మానసిక, భావోద్వేగ హింస
అవమానించడం, తిట్టడం, దూషించడం
ఇంట్లో తక్కువ చూపించడం
పిల్లల ముందే అవమానించడం
మానసిక ఒత్తిడి పెంచడం.
3. ఆర్థిక హింస
మహిళకు డబ్బు ఇవ్వకపోవడం
ఆమె జీతం, ఆస్తిపై హక్కు లేకుండా చేయడం, ఇంట్లో అవసరమైన ఖర్చులకు డబ్బు ఇవ్వకుండా నిరాకరించడం ఆర్థికంగా ఆధారపడేలా చేయడం. 4. లైంగిక హింస బలవంతంగా లైంగిక సంబంధం పెట్టుకోవడం ఆమె అంగీకారం లేకుండా లైంగిక చర్యలు చేయడం, లైంగికంగా అవమానించడం లేదా బలవంతపెట్టడం.
ఈ చట్టం ద్వారా మహిళలకు లభించే హక్కులు
మహిళకు ఈ చట్టం ప్రకారం కింది సహాయాలు, ఆదేశాలు ఇవ్వగలరు. 1. ప్రొటెక్షన్ ఆర్డర్:
భర్త లేదా కుటుంబ సభ్యుడు ఆమెకు హింస చేయకూడదని కోర్టు ఆదేశిస్తుంది. 2. రెసిడెన్స్ ఆర్డర్: ఆమెను ఇంటి నుండి బలవంతంగా బయటకు పంపకూడదు. ఆమెకు ఆ ఇంట్లో నివసించే హక్కు ఉంటుంది. ఆ ఇల్లు ఎవరి పేరులో ఉన్నా సరే. 3. మానిటరీ రిలీఫ్ ఆర్డర్ :
మహిళకు జీవన ఖర్చు (మెయింటనెన్స్), వైద్య ఖర్చులు ఇవ్వాలని ఆదేశించవచ్చు. 4. కస్టడీ ఆర్డర్: పిల్లల సంరక్షణపై తాత్కాలిక ఆదేశం ఇవ్వవచ్చు. 5. కంపన్సేషన్ ఆర్డర్: ఆమెకు హింస వల్ల మానసిక, శారీరక నష్టం కలిగితే పరిహారం ఇవ్వమని ఆదేశించవచ్చు.
ఎవరిని ఈ చట్టం కింద కేసులో చేర్చవచ్చు?
భర్త, భర్త కుటుంబ సభ్యులు, సహజీవనం చేసే వ్యక్తి, బంధువులు, ఆధారపడే వ్యక్తులు మొదలైనవారు.
ఎలా ఫిర్యాదు చేయాలి?
మహిళా పోలీస్ స్టేషన్, సంభందించిన కోర్ట్ లేదా మహిళా సంఘాలు, ఎన్జీవోల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.
ఫిర్యాదు రాతపూర్వకంగా లేదా మౌఖికంగా ఇవ్వవచ్చు.
ఎటువంటి కోర్టు ఫీజు లేదు. అంటే మహిళలకు పూర్తిగా ఉచితం.
ముఖ్యమైన విషయం
ఈ చట్టం కింద కేవలం మహిళలు మాత్రమే ఫిర్యాదు చేయగలరు.
అంటే, ఈ చట్టం మహిళ రక్షణ కోసం మాత్రమే. పురుషుడు ఈ చట్టం కింద ఫిర్యాదు చేయలేడు.



ఉదాహరణలు
భర్త తరచుగా కొడతాడు, తిడుతూ, శారీరక, మానసిక హింస
భర్త డబ్బు ఇవ్వకుండా ఇబ్బంది పెడతాడు, ఆర్థిక హింస అత్తమామలు తిడుతున్నారు. అవమానిస్తున్నారు. మానసిక హింస
భర్త బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకోవాలని చెబుతున్నాడు. లైంగిక హింస ఇవన్నీ గృహ హింస కిందకు వస్తాయి.

**అడ్వకేట్ రాజలింగు మోతే**

# కేకే ఓసీపీ ని సందర్శించిన డైరెక్టర్ పి అండ్ పి వెంకటేశ్వర్లు





**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 26:**


సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి ని ఆదివారం సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కే వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఓసి ప్రాజెక్టు స్థితిగతులపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకొని, అనంతరం ఓసిపి వ్యూయ్ పాయింట్ నుండి మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ లోడింగ్ ఎక్స్ ప్రెస్ వే ప్రతినిధులతో మాట్లాడుతూ, వెంటనే ఓబి వెలికితీత పనులు ప్రారంభించాలని సూచిస్తూ, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య, ఓసిపి ఇంచార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, రక్షణ అధికారి ఎన్ పైడయ్య, ఎక్స్ ప్రెస్ వే ప్రతినిధులు పాల్గొన్నారు.

# అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా మల్లం వెంకటేశం గౌడ్....

**వరంగల్ జిల్లా, అక్టోబర్ 26( అక్షర గలం) ప్రతినిధి:**



ఆదివారం జరిగిన అఖిల భారత గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో అఖిల భారత గౌడ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా మల్లం వెంకటేశం గౌడ్ ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ... నా మీద నమ్మకం తో నాకు అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు అప్పగించిన బాధ్యతలను సంఘం యొక్క విధివిధానాలకు లోబడి నా యొక్క కర్తవ్యాన్ని నిర్వహిస్తానని గౌడ సామాజిక కమ్యూనిటీ అభ్యున్నతికి, గౌడ జాతి విద్యార్థులకు విద్యకి సంబందించిన విషయాలలో నా వంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలియజేస్తూ సమావేశం లో పాల్గొన్న ప్రతి గౌడ బంధువులకు పేరు పేరు నా నా యొక్క కృతజ్ఞత అభివందనాలు తెలియజేస్తున్నాను అన్నారు.



# అత్యంత పారదర్శకంగా మద్యం లాటరీ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు.. కలెక్టర్....

**- మెదక్ పట్టణం వెంకటేశ్వర గార్డెన్ బోధన్ రోడ్**
**మెదక్ ఫంక్షన్ హాల్ నందు లాటరీ కార్యక్రమం.....**
**- 49 మద్యం షాపులకు లాటరీ కార్యక్రమం నిర్వహణ....**
**- మద్యం పాలసీ లాటరీ ప్రక్రియ**
**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్....**

**మెదక్, అక్టోబర్ 26 (అక్షర కలం):-**

అత్యంత పారదర్శకంగా మద్యం లాటరీ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్, బోధన్ రోడ్, మెదక్ ఫంక్షన్ లాటరీ నిర్వహణ ఏర్పాటులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 - 27 సంవత్సరాలకు మెదక్ జిల్లా లోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని %ూ%4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ తేదీ 23.10.2025 రోజున ముగిసిందని తెలిపారు. మెదక్ జిల్లాలోని మొత్తం (49) మద్యం షాపులకు గాను (1420) దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. దరఖాస్తు ఫీజు రూపంలో 42



కోట్ల 60 లక్షల రూపాయల ఆదాయం ఆర్జించడం జరిగిందన్నారు. సోమవారం రోజున మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్, బోధన్ రోడ్, మెదక్ ఫంక్షన్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలోని మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ సోమవారం రోజున ఉదయం 9.30 గంటలకల్లా శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ నందు హాజరు కావాలన్నారు. దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వారు దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చినటువంటి రసీదు కమ్ ఎంట్రీ పాస్ ఒరిజినల్ ను తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం APTELRNI No. 2009/27246

## గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ విగ్రహాన్నీ ఆవిష్కరించిన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి...





**అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి...**

త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలో ఆదివారం నాడు దివంగత నేత మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ విగ్రహ ఆవిష్కర మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి, నివాళు లర్పించిన మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి ,నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూర్ జయవీర్ రెడ్డి. అనంతరం రామ్మూర్తి యాదవ్ ప్రస్థానం గురించి మాట్లాడుతూ నియోజకవర్గానికి చేసిన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ , మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ,మాజీ జడ్పీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి , రామ్మూర్తి యాదవ్ కుటుంబ సభ్యులు , పార్టీ కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైసింగ్ 2047

# సమిష్టిగా సాధిద్దాం









## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26:**

తెలంగాణ రైసింగ్ 2047 లక్ష్యాన్ని రాష్ట్ర యువత సమిష్టిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎఎంసి మైదానంలో సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (పిపి) కె వెంకటేశ్వర్లు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రైసింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి చేసి దేశంలో నంబర్ 1 స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర యువత సమిష్టిగా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా అనేక కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్య శిక్షణతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వృత్తి విద్య కోర్సుల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలను పరుస్తుందని, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగం పొందిన వారు తమ రంగంలో నైపుణ్యత సాధించాలని తెలిపారు. యువత రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26:**

బాలసదనము భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల పరిరక్షణ, ఆశ్రయం కొరకు ప్రభుత్వం 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనము భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, గుత్తేదారుల సమన్వయంతో నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి పోటీల్లో పట్టణ విద్యార్థుల ప్రతిభ

**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 26:**

కాకతీయ యూనివర్సిటీ అనుబంధ విద్యాసంస్థలకు నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పట్టణానికి చెందిన డిగ్రీ విద్యార్థులు ఆడెపు రిషి కుమార్, అంకం శ్రీకర్, ఉప్పు అఖిల్, సాయి ప్రభాస్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాకి ద్వితీయ బహుమతిని తీసుకువచ్చారు. వరంగల్ జిల్లా హనుమకొండ క్యాంపస్ మైదానంలో గత మూడు రోజులుగా యూనివర్సిటీ అనుబంధ విద్యాసంస్థల విద్యార్థులకు నిర్వహించిన పేస్ 2 సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని జట్టుకు ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ జట్టులో పట్టణానికి చెందిన ఆడెపు రిషి కపూర్, అంకం శ్రీకర్, ఉప్పు అఖిల్, సాయి





ప్రభాస్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి, రన్నరప్ కప్పును సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

## పోరాడి బిసి రిజర్వేషన్లను సాధించుకుందాం

### బిసి, ఎస్సి, ఎస్టి, జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్

### జేఏసి జిల్లా అధ్యక్షులు ఎదునూరి రమేష్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడి బీసీ రిజర్వేషన్లను సాధించుకుందామని బిసి ఎస్సీ, ఎస్టీ



జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు ఎదునూరి రమేష్ లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి 9వ షెడ్యూల్లో రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం చేర్చాలని, రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి డాక్టర్ విశారదన్ మహారాజ్, మాజీ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు ల నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల కోసం భారీ ఆందోళనల కార్యక్రమాలకు సిద్ధం కాబోతున్నామన్నారు. జిల్లాలో త్వరలో ధర్నాలు, రిలే దీక్షలు తదితర నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ ఎంపీ లు పార్లమెంట్ లో గళం ఏత్తాలని డిమాండ్ చేశారు. 10 శాతం లేని అగ్రకులాలైన రెడ్డి, వెలమ, దొరలు భూమి, రాజ్యం, సంపద, పరిశ్రమలు అన్ని వారి కబంధ హస్తాల్లో ఉంటే 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు బానిసత్వం మిగిలిందన్నారు. ఉత్పత్తి కులాలైన బీసీ లకు తరతరాలుగా అన్యాయం జరుగుతుందని విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు రాజకీయ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లపై ఏకమై, తమ పోరాటంలో భాగస్వాములై మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కార్యదర్శి మంచర్ల సదానందం, జిల్లా నాయకులు నందిపాటి రాజు, రేగుంట రాకేష్, తాళ్ళపెల్లి చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

## గణేష్ జ్యువెలర్స్ దుకాణంలో చోరీ....

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ -26,**





నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ కు మరియు ఇందిరాగాంధీ కూడలికి సమీపంలో గల గణేష్ జువెలరీ బంగారం షాపులో ఆదివారం చోరీ జరిగింది. బంగారం దుకాణం సెటర్ల తాళాలను యంత్రాలతో దొంగలు కట్ చేయడం జరిగింది. షాపు దుకాణాల షట్టర్లను మోకాల మట్టుకు పైకి లేపి దుకాణంలోకి చొరబడి దుకాణంలోని మరొ గది తలుపుల లాక్ ను యంత్రంతో కట్ చేయడం జరిగింది. సామాగ్రి ఉన్న లాకర్ను పలు విధాలుగా యంత్రంతో కట్ చేశారు. చివరకు తెర్చుకోలేకపోయిందని వివరించారు. దుకాణంలో ఉన్న సిసి కెమెరాకు సంబంధించిన బాక్స్ ను చోరీ చేశారని యజమాని విజయ్ కుమార్ ఆదివారం మరికల్లో విలేకరులకు వివరించారు. దుకాణంలో ఉన్న సిసి కెమెరా యంత్రం రూ, 50 వేల వరకు ఉంటుందని ఆయన వివరించారు. మరికల్ పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు. బంగారం షాపులను మరికల్ పోలీసులు పరిశీలించారని, అదేవిధంగా మరికల్ పోలీస్ శాఖ వారు మాట్లాడుతూ దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటుకోవాలని సూచించారు .

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955